విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 8 | శనివారం 25 - 1 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 8 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 28 SATURDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00

## బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ లక్ష్యంగా సాగిన లోకేశ్ దావోస్ పర్యటన

**డబ్ల్యూఈఎఫ్ వేదికపై ఆంధ్రప్రదేశ్ అంతరంగాన్ని ఆవిష్కరించిన యువగళం**
**30మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలు**
**8 రౌండ్ టేబుల్ సమావేశాలు, 9మంది అంతర్జాతీయ నిపుణులతో చర్చలు**
**విజయవంతంగా పర్యటన ముగించుకొని రాష్టానికి బయలుదేరిన యువనేత**



అమరావతి: బ్రాండ్ ఏపీ పునరుద్ధరణే లక్ష్యంగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేది కపై యువనేత, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ గళాన్ని వినిపించారు. దావోస్ లో విజయవం తంగా తన పర్యటన పూర్తి చేసుకుని నేడు స్వదేశానికి బయలుదేరారు. దా వోస్ వేదికగా నాలుగు రోజులపాటు జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సద స్సులో 30 మందికి పైగా గ్లోబల్ పారి శ్రామి కవేత్తలతో మంత్రి లోకేశ్ ముఖ ాముఖి భేటీ అయ్యారు. తొలిరోజున స్విట్జర్లాండ్ పారిశ్రామి కవేత్తలు, తెలుగు డయాస్పోరా సమావేశా లకు హాజరై రాష్ట్రంలో పారిశ్రా మికాభి వృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవైపు గ్లోబల్ పారిశ్రామి కవేత్తలతో ముఖాముఖి భేటీలు నిర్వహి స్తూనే మరోవైపు 8 రౌండ్ టేబుల్ సమా వేశాలకు హాజర య్యారు. ఈ సం దర్భంగా ఆయా రంగా ల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలపై తమ గళాన్ని వినిపిం చారు. వివిధరంగాలకు చెందిన 9 మంది అంతర్జాతీయ నిపుణులతో సమా వేశమై ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలపై చర్చించారు. రాష్ట్ర ంలో ప్రజాప్ర భుత్వం ఏర్పాట య్యాక ప్రకటించిన ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధా నాలు, అమలు చేస్తున్న ప్రోత్సహా కాలు, పరిశ్రమలకు అనువైన పర్యా వరణ వ్యవస్థ, ఆర్టిఫిషి యల్ ఇంటిలి జెన్స్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో ఏపీ ప్రభుత్వ ప్రాధాన్యతలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు పారిశ్రామి కవేత్తలకు వివరించి రాష్ట్రంలో పెట్టు బడులు పెట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు నే తృత్వంలో ఏపీ ఏవిధంగా అభి వృద్ధి పథంలో పయని స్తుం దో ప్రత్యక్షంగా వివరించారు

## ఏపీ హైకోర్టులో ఇద్దరు అదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం

**ఇద్దరు అదనపు జడ్జిలతో ప్రమాణం చేయించిన సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్**



అమరావతి, జనవరి 24 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కొత్తగా నియమితులైన ఇద్దరు అదనపు న్యాయమూర్తులు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ డా.యడవల్లి లక్ష్మణరావు తో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. అదనపు న్యాయమూర్తులుగా వీరిరువు శు క్రవారం బాధ్యలు చేపట్టడంతో హైకోర్టులో న్యాయమూర్తుల సం ఖ్య 30 కి చేరింది. వీరిరువు రిని పదోన్నతిపై హైకోర్టు న్యాయ మూ ర్తులుగా నియమించాలని కోరు తూ కొద్దిరోజుల క్రితం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం కేంద్రానికి సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. ఈ సిఫార్సు మేరకు వీరిరువురిని అదనపు న్యాయమూర్తులుగా నియమించేందుకు రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఈ నెల 22 వ తేదీ బుధవారం ఆమోద ముద్రవేయడం జరిగింది.హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు,





అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్య క్షులు కె.చిదంబరం, డిప్యూటీ సాలిసిటర్ జనరల్ పి.పొన్నారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండా లక్ష్మీనా రాయణ,అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్,హైకోర్టు రిజిష్ట్రార్ జనరల్ (ఎఫ్ఎసి) శ్రీనివాస శివరాం, పలువులు రిజిష్ట్రార్లు, బార్ అసోసి యేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తాం: మంత్రి నారాయణ



అమరావతి: ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజధాని అమరాతి నిర్మాణం పునఃప్రారంభమయింది. రాజధాని నిర్మాణం పనులను పరుగులు పెట్టించాలనే లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తాజాగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... మూడేళ్లలో అమరావతి నిర్మాణా న్ని పూర్తి చేస్తామని చెప్పారు. న్యాయపరమైన ఇబ్బందుల కారణంగా పనుల ప్రారంభం ఆలస్యమయిందని తెలిపారు. మంత్రి నారాయణ ఈరోజు రాజధాని ప్రాంతంలో పర్యటించారు. నేలపాడు సమీపంలోని అడ్మినిస్ట్రేటివ్ టవర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లా డుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకు 40 పనులకు టెం డర్లను పిలిచామని నారాయణ తెలిపారు. అమరావతిని ప్రపంచ టాప్ 5 నగరాల్లో ఒకటిగా చేయాలనే లక్ష్యంతో ఐకానిక్ భవనాల నిర్మాణానికి నార్మన్ ఫోస్టర్ చేత డిజైన్ చేయించామని వెల్లడించారు. 2019కి ముందే టీడీపీ హయాంలో జడ్జ్ లు, అధికారులు, ఉద్యోగుల కోసం మొత్తం 4,053 ఫ్లాట్ లతో అపార్ట్ మెంట్ల పనులు ప్రారంభించామని తెలిపారు. అసెంబ్లీని 250 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తామని... సమావేశాలు లేని రోజుల్లో దాన్ని టూరి జం స్పాట్ గా మార్చేలా డిజైన్లు రూపొందించామని చెప్పారు. తాగునీటి పైపు లు, విద్యుత్ లైన్లు, డ్రైనేజీలు అండర్ గ్రౌండ్ లో ఉండేలా చేస్తున్నామని తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలను అనుసరించి పకడ్బందీగా మద్యం దుకాణాలు కేటాయించాం: జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 24 : (బాపట్ల) జనవరి 24 : గీత కులాలకు రిజర్వు చేసిన మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిలో కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రకటించారు. గీత, గౌడ కులాలకు రిజర్వ్ చేసిన మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ లాటరీ పద్ధతిలో స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం జరిగింది. అన్ని సామాజిక వర్గాలకు సమాన అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని కలెక్టర్ చెప్పారు. అందులో భాగంగా జిల్లాలో 12 మద్యం దుకాణాలకు పారదర్శకంగా లాటరీ ప్రక్రియ నిర్వహించామన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి పకడ్బందీగా మద్యం దుకాణాలు కేటాయించామన్నారు. గౌడ్ కులాలకు నాలుగు దుకాణాలు, గౌడ కులస్తులకు ఎనిమిది దుకాణాల చొప్పున 12 మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిలో కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. చీరాల టౌన్, కారంచేడు, నగరం, రేపల్లె గ్రామీణ ప్రాంతాలలో గౌడ్ కులస్తులకు మద్యం దుకాణాలు దక్కాయన్నారు. అలాగే బాపట్ల పట్టణం, రేపల్లె, అద్దంకి గ్రామీణ ప్రాంతం, అమర్తలూరు, ఇంకొల్లు, చుండూరు, జె పంగులూరు, వేటపాలెం ప్రాంతాలలో గౌడ కులాలకు దుకాణాలు దక్కాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జి. దేవదత్, బాపట్ల సహాయ ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి.వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీల, సంబంధిత సామాజిక వర్గాల వారు, తదితరులు పాల్గొన్నారు.

## ఇక నా భవిష్యత్తు వ్యవసాయం: విజయసాయిరెడ్డి




అమరావతి: వైసీపీ సీనియర్ నేత, జగన్ కు అత్యంత సన్నిహితుడిగా పేరుపొందిన విజయసాయిరెడ్డి తన ట్వీట్ తో హాట్ టాపిక్ గా మారారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని ఆయన చేసిన ప్రకటన ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక... విజయసాయిరెడ్డి పార్టీ కోసం గళం విప్పిన సందర్భాలు అతి తక్కువ అని చెప్పాలి. విజయసాయి జగన్ కు దూరం జరుగుతున్నారని కొన్ని నెలలుగా ప్రచారం జరుగుతోంది. అది ఇవాళ నిజం అయింది. కాగా, రాజకీయాల నుంచి తప్పుకుంటున్న ప్రకటించిన విజయసాయి... తాను ఏ పార్టీలో చేరడం లేదని స్పష్టం చేశారు. ఇక తాను వ్యవసాయం చేసుకుంటూ బతుకుతానని వెల్లడించారు. “ఇక నా భవిష్యత్తు వ్యవసాయం. సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఆదరించిన నా రాష్ట్ర ప్రజలకు, మిత్రులకు, సహచరులకు, పార్టీ కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను” అని విజయసాయిరెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు.

## మహారాష్ట్ర ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు.. ఐదుగురి మృతి..



మహారాష్ట్రలో భండారా జిల్లాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించింది. శుక్రవారం ఉదయం 10:30 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురు వర్కర్లు చనిపోయారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. పేలుడు తీవ్రతకు ప్లాంట్ పైకప్పు కూలిపోయిందని, పేలుడు శబ్దం దాదాపు 5 కిలోమీటర్ల దూరం వినిపించిందని చె ప్పారు. భారీగా పొగ, మంటలు ఎగిసిప డుతు న్నాయి. పేలుడు జరిగిన ప్రదేశంలో దాదాపు 12 మంది వర్కర్లు విధుల్లో ఉన్నారని, అందులో ఇద్దరిని రక్షిం చామని అధికారులు చెప్పారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఫ్యాక్టరీ వద్దకు చేరుకున్నారని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.

రాయల్ జర్నలిజం దినపత్రిక ROYAL JOURNALISM

# బాలల కోసం భారత రాజ్యాంగం పుస్తకాన్ని ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 24 : దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డి.బి.ఆర్.సి ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రాజ్యాంగ ప్రవేశిక లక్ష్యాలు అర్థమయ్యే విధంగా చిత్రాలతో రూపొందించిన పుస్తకాన్ని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రాజ్యాంగ స్ఫూర్తిని రాజ్యాంగ ప్రవేశకలో పొందుపరిచిన పదాల అర్థాలు తెలియజేసే విధంగా బొమ్మలతో రూపొందిం చిన పుస్తకం అద్భుతంగా ఉందని అన్నారు. ఈ కృషి చేసిన డి.బి.ఆర్.సి బృందానికి అభినందనలు తెలిపారు. డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ వి. భగవాన్ దాస్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన రాజ్యాంగం లో పౌరులందరికీ సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం కలిగి ఉండాలని, ప్రజలందరికీ సమాన అవకాశాలు హక్కులు కల్పించిందని అన్నారు. రాజ్యాంగ పీఠిక రాజ్యాంగ స్ఫూర్తిని తెలియజేస్తుందని అందుకే డిబిఆర్సి పీఠిక లోని అంశాలను విద్యార్థి లోకానికి తెలియజేసే లక్ష్యంగా ఫోటోలను రూపొందించి అన్ని జిల్లాలలోని విద్య సంస్థలలో ఎగ్జిబిషన్ ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ గ్లోరియా , జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రకాష్ రావు, డి.బి.ఆర్.సి ప్రతినిధులు డానీ, ఎన్ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రజారోగ్య సర్వే నిర్వహిస్తున్నాం

## ఇప్పటివరకు 66,946 గృహాలలో ఆరోగ్య సర్వే పూర్తి చేశాం: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 24 : బాపట్ల అభివృద్ధిపై సమగ్ర వివరాలతో డి డి ఆర్ సి సమావేశానికి అధికారులు తాజా సమాచారాన్ని తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. డి డి ఆర్ సి సమీక్ష నిర్వహణపై ముందస్తు సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆయన నిర్వహించారు. పి పి టి నివేదికను పరిశీలించారు. సమాచారం సమగ్రంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఇంటింటి ప్రజారోగ్య సర్వే నిర్వహిస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు 66,946 గృహాలలో ఆరోగ్య సర్వే పూర్తి చేశామన్నారు. ఏ కుటుంబాన్ని వదలకుండా ప్రణాళికతో సర్వే చేయాలన్నారు. ప్రాంతీయ వైద్యశాలను జిల్లా వైద్యశాలగా మార్చాలని నివేదిక పంపామన్నారు. రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రజలను కాపాడటానికి ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. 1,403 పాఠశాలల్లో 83 వేల 240 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నామన్నారు. మనబడి మన భవిష్యత్తు పథకం కింద 1571 పనులు మంజూరు కాగా, 1,052 పనులు పూర్తయ్యాయని, మిగిలిన 519 పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. మరో రూ.4.43కోట్లతో 147 పనులు సమగ్ర శిక్ష అభియాన్ కింద జరుగుతున్నాయన్నారు. పనులు సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల పెంపుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 35,380 ఎకరాలలో 32,092 మంది రైతులు సేంద్రీయ పద్ధతిలో వివిధ పంటలు సాగు చేస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా 2.70 లక్షల ఎకరాలలో పంటలు సాగుతున్నాయని, 78% ఈక్రాప్ బుకింగ్ పూర్తి అయ్యిందన్నారు. ఉద్యాన వన పంటల సాగులో బాపట్ల జిల్లా 90 శాతానికి పైగా లక్ష్యాలను చేరుకుని రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. పంటల విస్తీర్ణం మరింత పెరగడానికి రైతులలో చైతన్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించాలన్నారు. 4,500 ఎకరాలలో బిందు, తుంపర సేద్యం లక్ష్యంగా యూనిట్ల స్థాపనకు రూ.40కోట్ల రాయితీ ఏపీఎంఐపి ద్వారా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 3.36 లక్షల మెట్రిక్ టన్నుల మత్స్య సంపద ఉత్పత్తి లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. గుండ్లకమ్మ జలాశయంలో 1.50 లక్షల చేప పిల్లలు వదలడానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. నిజాంపట్నం ఓడరేవు అభివృద్ధిపై సమగ్ర వివరాలను నివేదికలో పొందుపరచాలన్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ ఎడమ కాలువ పరిధిలోని చెరువులన్నీ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు నింపుకోవాలని కలెక్టర్ చెప్పారు. పది రోజులు తదుపరి కాల్వ మరమ్మత్తు పనులు జరుగుతాయని, ఇలోగా తాగునీటి చెరువులన్నీ నింపాలని కలెక్టర్ తెలిపారు. నల్లమడ కాల్వ ఆధునికీకరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. గుంటూరు ఛానల్ మరమ్మతుల కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. కొరిశపాడు ఎత్తిపోతల పథకం, భవనాసి మెనీ రిజర్వాయర్ కొరకు భూసేకరణ త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 92 ఎత్తిపోతల పథకాలు ఉండగా 67పాక్షికంగా పనిచేస్తున్నాయన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద నిరుపేదలకు జీవనోపాధి కల్పించాలని ఆదేశించారు. పనులు విస్తృతంగా చేపడితే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నేరం జరిగిన తరువాత చేదించడం కాకుండా నేరం చేయాలంటే భయం ఏర్పడేందుకే ముందస్తుగా..

# నియంత్రించేందుకే కమాండ్ కంట్రోల్ వ్యవస్థ.: డిజిపి ద్వారకా తిరుమలరావు



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 24 : నేరాలు చేయాలనే ఉద్దేశం నేరస్తులకు రాకూడదనేది ప్రథమ లక్ష్యమని.., రాష్ట్రవ్యాప్తంగా లక్ష కెమెరాలు ఏర్పాటు చెయ్యడానికి ముందడుగులు వేస్తున్నామని, రాష్ట్ర గౌరవ డిజిపి ద్వారకా తిరుమలరావు తెలిపారు. జనవరి 24న శుక్రవారం బాపట్ల జిల్లాలోని చీరాల 1టౌన్, కారంచేడు పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేసినారు. చీరాల 1టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ను, కారంచేడు పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరకు నిర్మించిన వెయిటింగ్ హాల్ లను డీజీపీ ప్రారంభించినారు. ఈ సందర్భంగా డిజిపి మీడియాతో మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీని ఉపయోగించుకుంటూ భవిష్యత్తులో నేరాలు జరగటానికి, ఏవైనా అవాంఛనీయ ఘటన జరగడానికి, ట్రాఫిక్ సమస్యలు తలెత్తడానికి అవకాశం ఉన్న ప్రదేశాలను గుర్తించి అత్యాధునిక పరిజ్ఞానంతో టూ వే కమ్యూనికేషన్ విధానంతో చీరాల పట్టణంలో 150 సీసీ కెమెరాలను అదేవిధంగా సముద్ర తీర ప్రాంతమైన ఓడరేవు నుండి పొట్టి సుబ్బయ్య పాలెం వరకు 30, సముద్రానికి ప్రధాన రాకపోకల మార్గాలలో 30 సీసీ కెమెరాలను మొత్తం 210 సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందన్నారు. ఈ సీసీ కెమెరాలన్నీటిని అనుసంధానం చేసి చీరాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ నుండి పరిశీలించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా 25 మ్యానుఫ్యాక్ లు, ఒక డ్రోన్, ఎల్ఈడి మానిటర్ లు, రిపీటర్ వ్యవస్థ, ప్రతి కెమెరా వద్ద కూడా పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం పెట్టడం ద్వారా ఈ వ్యవస్థలన్నిటిని ఒక తాటి మీదకు తీసుకువచ్చి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా కమాండ్ కంట్రోల్ భవనం నుండి నేరుగా ఆదేశాలు జరిచెయ్యవచ్చునని సమీపంలో ఉన్న ప్రజలు కూడా ఈ పీఏ సిస్టం ద్వారా ఆదేశాలు అందుకొని జాగ్రత్త పడవచ్చునని తెలిపారు. ఈ వ్యవస్థ వలన నేర నియంత్రణ చేయవచ్చని నేర పరిశోధనలు కూడా ఎంతగానో ఉపయోగపడతాయని ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతంలో యాత్రికులకు మరింత రక్షణ ఇవ్వవచ్చునని తెలిపారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష కెమెరాలను అమర్చాలనే ఉద్దేశంతో ముందడుగు వేస్తున్నామన్నారు. ఇటీవల 1150 కెమెరాలను విజయవాడ పట్టణంలో అమర్చడం జరిగిందని తెలిపారు. నేను నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా నియోగించుకుంటూ వాటిని చేయిస్తున్నామన్నారు. టెక్నాలజీని బాగా వినియోగించుకుంటున్నామని తెలిపారు ఎక్కడ నేరం జరిగిన సమాచారం వెంటనే తెలిసిపోతుందన్నారు. ఇటీవల సూర్యలంక సుభద్ర తీర ప్రాంతంలో కార్తీక మాసంలో రోడ్ల సహాయంతో సముద్రంలో మునిగిపోతున్న వారిని గుర్తించి గజఈతగాళ్లు, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ముగ్గురు భక్తుల ప్రాణాలను కాపాడినారని తెలిపారు. విజయవాడ హాస్పటల్లో ఒక



పాపను ఎత్తు కెళ్లడం జరిగిందని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే ఆ కేసును గంటల వ్యవధిలోనే చేదించడం జరిగిందన్నారు. డ్రోన్ లు, సీసీ కెమెరాలు, బాడీ ఓన్ కెమెరాలు ఇతర సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. డిజిపి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు, దాతలు ముందుకు రావాలని వారి వారి ప్రాంతాల్లో వారి అవసరాలకు తగినట్లుగా, దుకాణలలో కానీ, అపార్ట్మెంట్ వద్ద, వ్యాపార సముదాయాల వద్ద, వారి ఇంటి పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. అలా ముందుకు వచ్చిన వారికి పోలీస్ శాఖ తరపు నుండి కూడా ప్రోత్సహిస్తామని తెలిపారు. అనంతరం కారంచేడు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి స్టేషన్ పైన నూతనంగా నిర్మించిన సిబ్బంది విశ్రాంత హాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు ఎం మాలకొండయ్య మాట్లాడుతూ చీరాల పట్టణంలో ఇటువంటి అధునాతన వ్యవస్థ అందుబాటులోకి రావడం ఎంతో ఆనందంగా ఉందని పెద్దపెద్ద నగరాలలో ఉన్న ఇటువంటి వ్యవస్థ అందుబాటులోకి రావడం వలన నేరాల తీవ్రత తగ్గుతుందని దొంగలు సంఘం వ్యతిరేక కార్యకలాపాలుకు పాల్పడే వారి ఆట కట్టించవచ్చని, ఒకవేళ ఏదైనా నేరం జరిగిన కానీ త్వరగా చేదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రేంజి ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాఠి, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి, చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.మాలకొండయ్య, పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు, ఇతర పోలీస్ అధికారులు, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ బధిరులు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం: బాల వీరాంజనేయ స్వామి



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 24 : రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం బాపట్ల నియోజక వర్గం వెదుళ్లపల్లి లోని ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ సంక్షేమ శాఖ మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భం గా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యాంగుల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని దివ్యాంగులకు 6వేల పెన్షన్ మరియు పూర్తిగా మంచంలో ఉన్న వికలాంగులకు 15 వేల రూపాయలు పెన్షన్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగులకు వసతి గృహాల్లో ఉన్న పిల్లలకు వారి ఖాతాలోనే పెన్షన్ వేయాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలను అన్ని వసతి గ్రహాల్లో విద్యార్థులకు పెన్షన్లు వారి ఖాతాలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. బాపట్ల ప్రభుత్వ బధిరులు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన అన్నారు. ప్రభుత్వ బధిరులు ఆశ్రమ పాఠశాలలో మరమ్మత్తులు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ బధిరులు పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ బధిరుల పాఠశాల నుండి బాలుర వసతి గృహనికి వెళ్లే దారిలో సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మగ్గం వర్క్, కంప్యూటర్ శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ప్రభుత్వ పాఠశాలలు తెరిచే నాటికి విద్యార్థులకు స్కూలు పుస్తకాలు, దుస్తులు అన్నీ కూడా అందజేస్తామని ఆయన అన్నారు. బదిరుల ఆశ్రమ పాఠశాలల్లో సిబ్బంది కొరత లేకుండా ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. బదిరుల ఆశ్రమ పాఠశాలలో సీట్లు



శాతం పెంచి బలోపేతం చేయడానికి తీసుకుంటామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో విశాఖపట్నంలో 200 కోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వ నిధుల తో పారా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంద న్నారు. రాష్ట్రంలోని వసతి గృహాల విద్యార్థులకు క్రీడలపై శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయిలో క్రీడలో పాల్గొనే విధంగా వారిని ప్రోత్సహిస్తా మన్నారు. బాపట్ల బధిరుల ఆశ్రమ పాఠశాలలో బాలురు వసతి గృహంలో పిల్లలకు అవసరమైన ఇనుప మంచాలను స్థానిక ఎమ్మెల్యే అందిస్తారని ఆయన అన్నారు. అలాగే బధిరులు ఆశ్రమ పాఠశాలలో డైనింగ్ హాల్లో విద్యార్థులు భోజనాలు చేయడానికి అవసరమైన టేబుల్లు, కుర్చీలను స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అందిస్తారని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాలలో



మరుగుదొడ్ల,వంటశాలను, డైయినింగ్ హాల్ ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థు లు వసతుల పై పేపర్ మీద వ్రాసి ఇచ్చిన పేపర్లను మంత్రి పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలలో వసతుల పై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండ లక్ష్మి నరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై వేగంగా చర్యలు



సీతానగరం :రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలో ప్రసిద్ధి గాంచిన స్వయంభు శ్రీ లక్ష్మినరసింహ స్వామి వారి ఆలయం అభివృద్ధికి డి పి ఆర్లు తయారుచేయాలని అన్నవరం దేవాలయం ఈ ఈ ,డి ఈ ఈ లను కోరగా శుక్రవారం ఎమ్మెల్యే ఆదేశానుసారం తయారుచేసిన డిపిఆర్ లను అన్నవరం దేవాలయం ఈ ఈ రామకృష్ణ అలాగే డి ఈ ఈ ఉదయ్ కుమార్ ఎమ్మెల్యే కి అందజేశారు.వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆలయ అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ డిపిఆర్ లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన నిధులు మంజూరు చేసేలా చూస్తానని ఈ సందర్భంగా తెలియజేసారు.అలాగే టెంపుల్ టూరిజం ద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ కి, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి దృష్టికి తీసుకువెళ్తానని తెలియజేసారు.అదేవిధంగా కోరుకొండ మండలం కణుపూరు దేవాలయం అభివృద్ధికి డిపిఆర్ తయారుచేయాలని.ఈ ఆలయానికి ముఖ్యంగా కొండకు రోడ్ మార్గం ఏర్పాటు చేయాలనీ, అలాగే కొండ దిగువన అర్ధనారీశ్వరుల విగ్రహం ఏర్పాటు చేసి భక్తులకు అవసరమైన సౌకర్యాలు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయడానికి డిపిఆర్ తయారుచేయాలని అన్నవరం దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను కోరడమైనది.

# డిగ్రీ కళాశాలలో జేకేసి ఆధ్వర్యంలో జాబ్ మేళా

సీతానగరం:మండల కేంద్రమైన సీతానగరంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 30వ తారీఖున జేకేసి అలాగే వికాస ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నారని. ఐ ఎస్ ఓ, ఎన్ ఎక్స్ ,టాటా , హుందాయి కంపెనీల ప్రతినిధులు వివిధ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని,ఈ ఉద్యోగాలకు 10వ తరగతి, ఇంటర్ ,డిగ్రీ అర్హతలు కలిగిన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చిట్టిబాబు శుక్రవారం తెలియజేశారు, జాబ్ మేళాకి వచ్చే విద్యార్థులు తమ బయోడేటా జిరాక్సు ,సర్టిఫికెట్లు తీసుకొని రావాల్సిందిగా కోరారు.ఒక రెండు నిమిషాలు కొట్టే అయిపోతుంది

# మండపేటలో ఘనంగా పెంతుకోస్తు మహాసభలు




మండపేట: మండపేట లో 9 రోజులు పాటు నిర్వహించనున్న పెంతుకోస్తు మహాసభలు దేవాది దేవుడైన యెహోవా కృపతో అద్భుతమైన సాక్ష్యాలు తో విజయంగా జరుగుతున్నాయని తాపేశ్వరం జీసస్ క్రైస్ట్ గ్లోరీ చర్చ్ పాస్టర్,జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ డేనియల్ పాల్ పేర్కొన్నారు. మండపేట స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న పెంతుకోస్తు మహాసభల నిర్వహణ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపేటలో ప్రతి ఏడాది పెంతుకోస్తు మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో ఏడు రోజులు పాటు ఈ సభలు నిర్వహిస్తే ఈ ఏడాది తొమ్మిది రోజులు పాటు పెంతుకోస్తు మహాసభలు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈనెల 23 గురువారం నుండి 31 వరకు ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుండి రాత్రి పది గంటల వరకు ఈ మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. వేలాది మంది క్రైస్తవులు , క్రైస్తవతరులు ఉపదేసకులు దైవజనులుహాజరవుతున్నారని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి 25 మంది దైవజనులు ప్రత్యేకంగా విచ్చేస్తున్నారని తెలిపారు. తొమ్మిది రోజులు ఇక్కడికి వచ్చే క్రైస్తవులందరి కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. మూడు విభాగాల్లో సభలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 23వ తేదీ నుండి పెంతుకోస్తు క్రైస్తవ మహాసభలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ షారోన్ ప్రత్యేక వర్తమానం అందజేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రఖ్యాతి చెందిన ప్రసంగీకులు అనిల్ కుమార్ ఈనెల 31న రాత్రి ప్రత్యేక వర్తమానాన్ని అందజేస్తారని ఆయన పేర్కొన్నారు. పలువురు ప్రముఖులు దైవజనులు ఈ సభలకు హాజరై సందేశాన్ని అందజేస్తారని తెలిపారు. మండపేట పరిసర ప్రాంతాల నుంచి క్రైస్తవులు క ఈ సభలకు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉండ్రాజవరపు సుందర విజయం,తలారి భూషణం,జీఎస్.వీ మణి కుమార్, ఎం.డేవిడ్ రాజు, కే. ఎలీషా రాజు, వీ. శ్యామ్ మహిమ కుమార్, ఎం ఏసు రత్నం, ధూళి జయరాజు, గోశాల ప్రసాద్(ఏలీయా) గాలింకి నాగేశ్వరరావు, విక్టర్ సమూయేలు,జి పాల్ సుధాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలి

కాకినాడ, : కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు సమిష్టిగా పని చేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ లో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ పట్టణం ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా జీజీహెచ్ అభివృద్ధి కమిటీకి నూతనంగా నియమితులైన గౌరవ సభ్యులు, వివిధ విభాగాల వైద్య అధికారులు హాజరయ్యారు. మెడికల్ ఎక్విప్మెంట్, సివిల్ వర్క్, అంతర్గత రహదారుల నిర్మాణం, కొత్త వాటర్ ట్యాంకు నిర్మాణం, పార్కింగ్ ప్రదేశం, స్ట్రక్చర్స్, ర్యాలీలు, ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు ద్వారా అందిస్తున్న వైద్య సేవల వివరాలు, ఎంఆర్ఐ స్కానింగ్ కు ఫిలిమ్స్, ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంట్, మున్సిపల్ వాటర్ పైప్ లైన్లు వంటి ప్రధానాంశాలకు ఈ సమావేశంలో కమిటీ చర్చించింది.జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ వార్డుల్లో పనిచేస్తున్న వైద్యులు ఇతర సిబ్బంది హాజరు, ఓపి, మందులు ఇచ్చే కౌంటర్ల దగ్గర రద్దీ లేకుండా చూడటం, వార్డుల్లో నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జీజీహెచ్ లోని మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వానికి నివేదిక పంపించడంతోపాటు వివిధ సంస్థల సామాజిక బాధ్యత కింద, నిధులు సమకూర్చుకొని జీజీహెచ్ అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నూతనంగా నియమితులైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు సమిష్టిగా పని చేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ..ఉమ్మడి తూర్పుగోదావరి పశ్చిమగోదావరి విశాఖపట్నం జిల్లాలో నలుమూలల నుంచి నిత్యం అధిక సంఖ్యలో ప్రజలు జీజీహెచ్ ద్వారా వైద్య సేవలు పొందుతున్నందున జీజీహెచ్ మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఇదివరకే జీజీహెచ్ ను సందర్శించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తన దృష్టికి కొన్ని సమస్యలు వచ్చాయని ఎంపీ తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో జీజీహెచ్ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ జిల్లాలో అన్ని అభివృద్ధి కార్యక్రమాల కంటే ఆసుపత్రి అభివృద్ధి ఎంతో ముఖ్యమైనదన్నారు. కాకినాడ ఎంపీ ల్యాండ్స్ నిధులు అత్యధికంగా కేటాయించాలన్నారు. ఆసుపత్రిలో 500 పడకల ఎంసీహెచ్ బ్లాక్ భవనాలు నిర్మాణానికి 2014లో ప్రభుత్వము అనుమతి ఇవ్వడం జరిగిందని ప్రభుత్వం మారిన తర్వాత అవి నిలుపుదల అయిపోయాయని, ఆర్ఎంసీలో చదువుకుని డాక్టర్లు అయిన వారు పూర్వ విద్యార్థులు అందరూ రూ.40 కోట్లతో భవనాలు నిర్మించాలని నిర్ణయించారని వారందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎస్.లావణ్య కుమారి, డీఎంఅండ్ హెచ్వో డా జె.నరసింహ నాయక్, డిసిహెచ్ఎస్ ఎన్.స్వప్న, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.శ్రీధర్, ఏపీ ఎంఎస్ఐడీసీ ఈఈ సీహెచ్ రత్నరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ కర్త డా.పి.రాధాకృష్ణ,ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు అమన్ జైన్, అడగాలా శివ, ఇంటి.గంగా రాజేష్, వి.ఉమా మహేశ్వరి, ఎం.లక్ష్మణమూర్తి, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, అడ్డగర్ల శివ, జీజీహెచ్ వివిధ విభాగాల అధిపతులు ఇతర వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా దంత వైద్య కళాశాల విద్యార్థుల ర్యాలీ






ఏలూరు సిటి,:జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా సెయింట్ జోసెఫ్ దంత వైద్య కళాశాల విద్యార్థులు దుగ్గిరాల నుండి దంత వైద్య కళాశాల వరకు ప్లకార్డను ప్రదర్శిస్తూ బాలికల సాధికా రతను, ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను తెలుపుతూ శుక్రవారం ఉదయం ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రెవ. ఫాదర్ జి. మోజెస్, ప్రజాదంత వైద్య విభాగం హెచ్ఓడి డా. పావన సంధ్య బాలికల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం జరిగింది. మరియు ప్రిన్సిపల్ డా. ఎన్ స్లీవరాజ్, కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ మోజెస్,ఫాదర్ ఫెలిక్స్ ఎంతగానో ప్రోత్సాహించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాదంత వైద్య విభాగం స్టాఫ్, హౌస్ సర్జన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఉచిత హోమియో మెడికల్ క్యాంప్


సీతానగరం: మండలంలోని వంగలపూడి గ్రామంలో (25 ) శనివారం అంతర్జాతీయ అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఉచిత హోమియో మెడికల్ క్యాంప్ నిర్వహించబడుతుంది. ఈ క్యాంపులో లండన్ లో వైద్య సేవలు చేసిన అనుభవం కలిగిన వైద్యులు అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స కోసం రోగులను పరీక్షించి, ఉచిత హోమియోపతి మందులను అందించనున్నారు. కరోనా వ్యాక్సిన్ కారణంగా ఎదురయ్యే దుష్ప్రభావాలను నివారించడంలో ఈ క్యాంప్ ప్రత్యేక దృష్టి సారించనుందని వంగలపూడి మసీదు గురువు ముహమ్మద్ అక్బర్ తెలిపారు. వంగలపూడి గ్రామపంచాయతీ కార్యాలయం సమీపం. ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గం టల వరకుఈ కార్యక్రమంలో కమ్యూనిటీ జిల్లా అధ్యక్షులు షేక్ సుల్తాన్, జిల్లా ఇన్చార్జ్ ముహమ్మద్ సిరాజ్, భారత దేశ నూరుల్ ఇస్లాం శాఖప్రజా సంబంధాల అధికారి సజీల్ గోరి, రాష్ట్ర ప్రజా సంబంధాల అధికారి జావిద్ గ్రామ మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొంటారు.

# అన్నపూర్ణ ఆలయం నిర్మాణ ఇబ్బందులు లేకుండా చర్యలు: ఎమ్మెల్సీ తోట



మండపేట:మండపేట బూరుగుంట చెర్వు వద్ద గతంలో నిర్మించిన అన్నపూర్ణ ఆలయ ఇబ్బందులు లేకుండా కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. కౌన్సిలర్ కాసినకాశీ విశ్వనాథం మాట్లాడుతూ తమ వార్డు లో నిర్మించిన ఆలయం కు సంబంధించిన విన్నపాన్ని అందజేసామని దీన్ని కౌన్సిల్ కు తీసుకురాలేదని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ టివి రంగారావు మాట్లాడుతూ దానిపై కోర్టు లో కేసు వుందని పేర్కొన్నారు. ఈ సమయం లో కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ మాట్లాడుతూ దీనిపై మున్సిపాల్టీ కేసు వేసిందని దాన్ని ఉపసంహరించే సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ దశలో ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ అక్కడి ప్రజలందరి కోరిక మేరకు తమ ప్రభుత్వం హయంలో ఆలయం నిర్మించారన్నారు. కొందరు దీనిపై పిటిషన్ వేశారని పేర్కొన్నారు.దీంతో మునిసిపాలిటీ కేసు నమోదు చేసిందన్నారు. దీనికి టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ స్పందిస్తూ ఫిర్యాదు మేరకు అన్ లైన్ లో నోటీసులు ఇచ్చామని దీనికి ఆలయ నిర్వాహకులు స్పందించక పోవడం తో ఆన్లైన్ లో జనరేట్ అయిన రూ 6 లక్షలు పెనాల్టి చెల్లించాలని నోటీసులు ఇచ్చి కోర్టు లో కేసు ఫైల్ చేశామన్నారు. దీనిపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ దీనిపై కౌన్సిల్ చర్యలు తీసుకోవాలని కోరారు. కేసు వాపసు తీసుకొనేందుకు వున్న అవకాశాలు పరిశీలించాలని పేర్కొన్నారు.ఈ అంశాన్ని వచ్చే కౌన్సిల్ కు తీసుకొని రావాలని అపుడు కౌన్సిల్ నిర్ణయం తీసుకోవచ్చని చెప్పారు.దీనిపై న్యాయ సలహా సూచనలు తీసుకొని చర్యలు తీసుకుంటామని కమిషనర్ టీవీ రంగారావు పేర్కొన్నారు.

# కౌన్సిల్ సాధారణ,బడ్జెట్ సమావేశం



మండపేట:ఆర్థిక ఇబ్బందులూ ఉన్న ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీ మేరకు టీడ్కో రుణాలు రద్దు కు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుపేర్కొన్నారు. మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ సాధారణ, బడ్జెట్ సమావేశాలు జరిగాయి. ఎమ్మెల్యే వేగుళ్ళ, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు టిడ్కో రుణాలు రద్దు చేస్తున్నారా అని ప్రశ్నించారు.దీనికి కమిషనర్ టీవీ రంగారావు సమాధానం ఇస్తూ బ్యాంక్ రుణాలు చెల్లించని వారికి ప్రభుత్వం వారి రుణాలు చెల్లించేలా ఉత్తర్వులు వచ్చాయని తెలిపారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకొని కమిషనర్ ఇచ్చిన సమాధానం తనకు అర్థం కాలేదన్నారు. తోట, చైర్ పర్సన్ లకు అర్థమైందా అంటూ ప్రశ్నించారు. ఇద్దరు మాట్లాడకపోవడం తో కమిషనర్ ను ఉద్దేశించి రెండు ముక్కల్లో సమాధానం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.దీంతో ఆయన నీళ్ళు నిలిమిలారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కమిషనర్ మాటల గారడీ తో పెద్దలు ఎమ్మెల్సీ తోటని కన్ఫ్యూజ్ చేశార నిపేర్కొన్నారు. సమాధానం వివరణలో లేదన్నారు.దీనిపై ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇచ్చారు. రుణాలు రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఖజానా పరిస్థితి దృష్టి లో ఉంచుకొని నిర్ణయం ప్రకటిస్తారని చెప్పారు. గతంలో జగన్ రుణాలు రద్దు చేస్తామని చెప్పి అధికారం లో వచ్చిన తర్వాత రూ 500 ఇళ్ళ కే రద్దు చేసారని అనంతరం ఎన్నికల్లో ఆయన కు ఎటువంటి ఫలితం ఎదురైంది అందరికీ తెలిసిందే అన్నారు. అలాగే కూటమి హామీ నెరవేర్చకపోతే అలాంటి ఫలితాలు వుంటాయని తెలుసని పేర్కొన్నారు. పని చేసే ప్రభుత్వాలకు ప్రజలు మద్దతు ఇస్తారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ కి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. 400 మంది లక్ష రూపాయలు చెల్లించిన వారికి అపార్ట్మెంట్లు స్వాధీనం చేయలేదన్నారు. వీరికి బ్యాంక్ రుణం ఇవ్వలేదని అంటున్నారన్నారు. దీనిపై తనవద్దకు ఓ లబ్ధిదారులు వచ్చి తను తొలుత లక్ష రూపాయలు చెల్లించన్నట్లు చెప్పారన్నారు. తమను బ్యాంక్ కు తీసుకొని వెళ్లారని రూ 3.,40 లక్షలు బ్యాంక్ రుణం కోసం సంతకాలు పెట్టమని చెప్పారన్నారు. 2.70 రిలీజ్ చేశారనీ మిగిలిన రు 70 వేలుఇవ్వలేదనిచెప్పారన్నారు. కాగా రూ 2.70 లక్షలకు వడ్డీ చెల్లిస్తున్నమని తెలిపారని పేర్కొన్నారు. తనకు అపార్ట్మెంట్ స్వాధీనం చేయలేదని చెప్పారనీ పేర్కొన్నారు.దీన్ని ఎమ్మెల్యే కౌన్సిల్ లో ప్రస్తావించారు. ఇలా ఇంకా ఎంత మంది వున్నారని టిడ్కో అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. 136 మంది వున్నారని సమాధానం ఇచ్చారు. ఎందుకు ఇవ్వలేదని చైర్ పర్సన్ ఇవద్దన్నారా. ఎమ్మెల్సీ వద్దన్నారా, తను ఇవద్దన్నాన అంటూ ప్రశ్నించారు.దీనిపై అధికారులు జవాబు ఇవ్వలేక పోయారు. తక్షణమే వారికి స్వాధీనం చేయడం లో కమిషనర్ కు అభ్యంతరం వుందా అంటూ ప్రశ్నించారు. దీనికి కమిషనర్ అభ్యంతరం లేదని చెప్పడం తో వెంటనే వారికి అపార్ట్మెంట్ లు స్వాధీనం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

# ఏపీలో విద్యార్థులకు శుభవార్త.. అకౌంట్‌లలోకి డబ్బులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఉత్తర్వులు జారీ

అమరావతి :ఏపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను రిలీజ్ చేశారు. ప్రభుత్వం రెండు వేర్వేరు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధుల్ని ముస్లిం మైనార్టీలు, క్రైస్తవ మైనారిటీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం వినియోగించనున్నారు. కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ డబ్బుల్ని కాలేజీ యాజమాన్యాల అకౌంట్‌లలోకి డబ్బుల్ని విడుదల చేయాలని నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం తీపికబురు చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటుకు సంబంధించిన నిధుల్ని విడుదల చేసింది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి మైనారిటీ విద్యార్థులకు మొత్తం రూ.40.22 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంటు చేసేందుకు ఈ నిధుల్ని రిలీజ్ చేశారు. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇచ్చింది. ఈ రూ40.22 కోట్లలో.. ముస్లిం మైనారిటీ విద్యార్థుల ఫీజుల చెల్లింపులకు రూ.37.88 కోట్లు, క్రైస్తవ మైనారిటీ విద్యార్థుల కోసం రూ.2.34 కోట్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.ఏపీ ప్రభుత్వం ఈ మేరకు ఈ నిధులకు సంబంధించి రెండు వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేసింది. మైనారిటీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు నిధులు విడుదల చేయడంపై మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ హర్షం వ్యక్తం చేశారు.. ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ఈ డబ్బులు అకౌంట్‌లలోకి జమ చేయనున్నారు.

**మరికొన్ని నిధులు విడుదల**

మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ పాఠశాలల సమావేశాల కుకు సంబంధించి సమగ్ర శిక్షా అభియాన్ నిధుల్ని విడుదల చేసింంది. రవాణా భత్యం, నిర్వహణ ఖర్చుల నిమిత్తం మొత్తం రూ.28.09 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు వచ్చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,809 క్లస్టర్లు ఉంటే.. ఒక్కోదానికి రూ.లక్ష చొప్పున ప్రభుత్వం కేటాయించింది. ప్రభుత్వం విడుదల చేసిన ఈ నిధుల్లోంచి నిర్వహణకు రూ.30వేలు, బోధన, అభ్యసన మెటీరియల్‌కు రూ.25వేలు, ఇతర ఖర్చులకు రూ.35వేలు, రవాణా భత్యానికి రూ.10వేలు చొప్పున వ్యయానికి అనుమతి ఇచ్చింది ప్రభుత్వం.అలాగే పీఎం అజయ్ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన అనుమతులిచ్చింది. రూ.9.15 కోట్ల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. ఈ మొత్తాన్ని



కేంద్రం గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా అందించింది. ఈ నిధుల వినియోగించిన అనంతరం కేంద్రానికి యూసీలు సమర్పించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఎస్సీ కార్పొరేషన్ ఎండీని ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. అంతేకాదు పెద్ద జీయంగార్, చిన్న జీయంగార్ మఠాలకు అదనపు గౌరవ వేతనం చెల్లింపులకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ప్రస్తుతం చెల్లిస్తున్న గౌరవవేతనానికి (ఏటా) అదనంగా పెద్దజీయంగార్ మఠానికి రూ.60 లక్షలు, చిన్నజీయంగార్ మఠానికి రూ.40 లక్షలు చెల్లించేలా టీటీడీ పాలకమండలి ఇటీవల తీర్మానం చేయగా.. ఏపీ సర్కార్ ఆమోదించింది.


# టీడీపీ ఎమ్మెల్యేపై కత్తితో దాడికి యత్నం.. సొంత పార్టీ నేతలే ఇలా!

గుంటూరు: గుంటూరు తూర్పు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్‌పై దాడికి యత్నం కలకలం రేపింది. జరిగింది. గుంటూరు ఒకటో డివిజన్‌లో సుభాష్ చంద్రబోస్ సేవా మిత్ర మండలి అధ్యక్షురాలు మొవ్వా శైలజ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే నజీర్ అహ్మద్‌ను ఆహ్వానించడంతో వెళ్లారు.. ఇంతలో కొందరు తమకు తెలియకుండా ఎమ్మెల్యే ప్రైవేట్ కార్యక్రమానికి హాజరు కావడంపై ప్రశ్నించారు. ఈ క్రమంలో వాగ్వాదం తోపులాటతో గందరగోళం కనిపించింది.. ఈ క్రమంలో ఎమ్మెల్యేపై దాడికి ప్రయత్నం జరిగింది.గుంటూరులో టీడీపీ ఎమ్మెల్యేపై కత్తితో దాడికి యత్నించిన ఘటన కలకలం రేపింది. ఓ కార్యక్రమానికి వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగింది. గుంటూరు ఆర్టీసీ కాలనీలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా స్థానికులైన మొవ్వా శైలజ, కార్యదర్శి మహేంద్ర విద్యార్థులకు ఆటల పోటీలు, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందించేందుకు గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్‌ను ఆహ్వానించడంతో వెళ్లారు. ఎమ్మెల్యే వచ్చే సమయంలో స్థానిక టీడీపీ నేతలు ఫిరోజ్, యాసిన్, రోషన్, ఇంతియాజ్, మున్నాలు అక్కడికి



వచ్చారు. తమకు తెలియకుండా కార్యక్రమం ఎవరు ఏర్పాటు చేశారంటూ నిర్వాహకురాలు శైలజతో గొడవకు దిగారు.. ఈ క్రమంలో వాగ్వాదం జరిగింది.అక్కడికి వచ్చిన ఫిరోజ్ నిర్వాహకురాలు శైలజను దూషిస్తుండటంతో ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ వద్దని వారించారు.. మహిళ పట్ల ఇలా ప్రవర్తించడం సరికాదన్నారు. అక్కడితో ఆగని ఫిరోజ్ రెచ్చిపోయారు.. ఎమ్మెల్యేతో కూడా వాగ్వాదానికి దిగారు. తన దగ్గరున్న కత్తి తీసుకుని ఎమ్మెల్యేపై దాడికి ప్రయత్నించడంతో తోపులాట జరిగింది. వెంటనే గన్‌మెన్‌తో పాటూ పోలీసులు ఫిరోజ్‌ను అడ్డుకున్నారు.. టీడీపీ కార్యకర్తలు ఫిరోజ్‌ను ఆపారు. ఈ ఘటనలో ఎమ్మెల్యేకు పెద్ద ప్రమాదమే తప్పింది. ఈ ఘటన తర్వాత కార్యక్రమ నిర్వాహకురాలు శైలజతో పాటు ఎమ్మెల్యే అహ్మద్ గన్‌మెన్ చేసిన ఫిర్యాదుతో.. ఫిరోజ్, మున్నా, ఇంతియాజ్, రోషన్, యాసిన్‌లపై ఓల్డ్ గుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.మరోవైపు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ కార్యక్రమానికి హాజరైన డివిజన్‌కు ఇంతియాజ్ టీడీపీ అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన సోదరుడు సయ్యద్ ఫిరోజ్ గత కార్పొరేషన్ ఎన్నికల్లో ఈ డివిజన్ నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం ఆయన నగర టీడీపీ ఉపాధ్యక్షుడిగా ఉన్నట్లు చెబుతున్నారు. సొంత పార్టీకి చెందిన నేతలే ఇలా ఎమ్మెల్యేపై దాడికి ప్రయత్నించడం కలకలంరేపింది. పోలీసులు ఈ ఘటనపై పూర్తిస్థాయిలో ఆరా తీస్తున్నారు.. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# మార్చి 17 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు.. టైం టేబుల్‌లో స్వల్ప మార్పు!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పదో తరగతి విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పబ్లిక్ పరీక్షల టైం టేబుల్ విడుదలైంది. మార్చి నెలలో పబ్లిక్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. సబ్జెక్టుల వారీగా పబ్లిక్ పరీక్షల తేదీలను విద్యాశాఖ వెల్లడించింది. ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ పేపర్లకు మాత్రం ఒక్కోరోజు ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. మిగతా అన్ని సబ్జెక్టుల పరీక్షలు యథావిధిగా కొనసాగుతాయి. షెడ్యూల్ ప్రకారం మార్చి 17వ తేదీ నుండి ఏప్రియల్ 1వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి.

టెన్త్ 2024 పబ్లిక పరీక్షల పూర్తి షెడ్యూల్ ఇదే..

మార్చి 17, 2025 (సోమవారం) ఫస్ట్ ల్యాంగ్వేజ్, ఫస్ట్ ల్యాంగ్వేజ్ పేపర్ 1 పరీక్ష

మార్చి 19, 2025 (బుధవారం) సెకండ్ ల్యాంగ్వేజ్ పరీక్ష

మార్చి 21, 2025 (సోమవారం) ఇంగ్లిష్ పరీక్ష

మార్చి 22, 2025 (శుక్రవారం) ఫస్ట్ ల్యాంగ్వేజ్ పేపర్ 2, OSSC మెయిన్ ల్యాంగ్వేజ్ పేపర్ 1

మార్చి 24, 2025 (సోమవారం) మ్యాథమెటిక్స్ పరీక్ష

మార్చి 26, 2025 (బుధవారం) ఫిజికల్ సైన్స్ పరీక్ష

మార్చి 28, 2025 (శుక్రవారం)బయోలాజికల్ సైన్స్ పరీక్ష

మార్చి 29, 2025 (శనివారం) OSSC మెయిన్ ల్యాంగ్వేజ్ పేపర్ 2, SSC ఒకేషన్ కోర్సు

మార్చి 31 లేదా ఏప్రిల్ 1, 2025 (సోమవారం లేదా మంగళవారం) సోషల్ స్టడీస్ పరీక్ష

నిజానికి మార్చి 31వ తేదీన రంజాన్ సెలవు దినంగా ప్రభుత్వ కేలండర్‌లో ఉంది. నెలవంక మార్చి 31వ తేదీన కనిపిస్తే అదే రోజు రంజాన్ ఉంటుంది. ఒకవేళ ఆ రోజున పండగ వస్తే ఏప్రిల్ 1న సాంఘిక శాస్త్రం పరీక్ష నిర్వహిస్తామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు శ్రీనివాసులరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

# మొన్న శ్రీ చైతన్య.. నేడు నారాయణ జూనియర్ కాలేజీ.. ఫీ'జులుం'కి మరో విద్యార్థి బలి!

అనంతపురం : ప్రైవేట్ జూనియర్ కాలేజీల ధన దాహానికి మరో విద్యార్థి బలయ్యాడు. సంక్రాంతి సెలవుల తర్వాత కాలేజీకి వచ్చిన ఇంటర్ విద్యార్థి.. సకాలంలో ఫీజులు చెల్లించలేదని కాలేజీ యాజమన్యం కళాశాలలోకి అనుమతిం చకుండా గేటువద్దే గంటల తరబడి బయటే నిలబెట్టారు. దీంతో అవమా ఓనంగా భావించిన ఆ విద్యార్థి కళాశాలలోని మూడో అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం అనంతపురంలో చోటుచేసుకున్న ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. అసలేం జరిగిందంటే. శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం రామాపురం గ్రామానికి చెందిన చరణ్ (16) అనే విద్యార్థి అనంతపురం నగర శివారు సోములదొడ్డి సమీపంలోని నారాయణ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. ఇటీవల సంక్రాంతి సెలవుల అనంతరం చరణ్‌ను అతడి సోదరుడు గురువారం అతడిని కళాశాలలో విడిచి పెట్టేందుకు వచ్చాడు. ఈ సమయంలో నాయాణణ కాలేజీ యాజమన్యం చరణ్ ఫీజు బకాయి ఉన్నాడని, మొత్తం ఫీజు వెంటనే చెల్లించాలని ఒత్తిడి



చేసినట్లు కుటుంబ సభ్యులు, పలు విద్యార్థి సంఘాలు తెలిపారు. ఈ క్రమంలో చాలా సేపటి వరకు చరణ్‌లోను కాలేజీ లోనికి వెళ్లకుండా బయటే నిలబెట్టారు. దీంతో చరణ్ సోదరుడు ఎలాగోలా సర్దిచెప్పడంతో యాజమన్యం లోనికి రానిచ్చారు. ఈ తర్వాత ఏం జరిగిందో తెలియదుగానీ గురువారం తరగతులు జరుగుతున్న సమయంలో చరణ్ క్లాస్ రూంలో నుంచి బయటకు వచ్చి అధ్యాపకుడు చూస్తుండగానే మూడో అంతస్తులోని నుంచి ఒక్కసారిగా కిందకు దూకేశాడు.ఈ ఘటనలో చరణ్ తలకు బలమైన గాయాలవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. అప్రమత్తమైన కళాశాల యాజమాన్యం చరణ్ మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి.. రక్తమోడిన ప్రాంతమంతా గుట్టుచప్పుడు కాకుండా హడావుడిగా శుభ్రం చేసేశారు. దీంతో కాలేజీ యాజమాన్యం తీరును నిరసిస్తూ పలువురు విద్యార్థి సంఘాలు, కుటుంబ సభ్యులు కాలేజీ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఇటీవల విజయవాడ సమీపంలోని గోసాల శ్రీచైతన్య కళాశాల యాజమన్యం కూడా ఓ ఇంటర్ విద్యార్థిపట్ల ఇదే విధంగా అమానుషంగా ప్రవర్తించారు. ఫీజు కట్టలేదని అర్ధరాత్రి వరకు గేటు బయటే నిలబెట్టారు. మీడియతోపాటు పోలీసులకు సమాచారం అందడంతో విద్యార్థిని లోనికి అనుమతించారు.

# మహా శివరాత్రికి శ్రీశైలం వెళ్లే భక్తులకు తీపికబురు.. దర్శనాలపై కీలక నిర్ణయం



అమరావతి : శ్రీశైలం మల్లన్న క్షేత్రానికి మహాశివరాత్రి సందర్భంగా భక్తులు భారీగా తరలిరానున్నారు. వచ్చే నెల 19 నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలకు శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ప్రధానంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, రవాణా, భక్తులకు శీఘ్రదర్శనం తదితర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలాగే దర్శనాలకు సంబంధించి తీసుకున్న నిర్ణయాలను కూడా కలెక్టర్ రాజకుమార్ వెల్లడించారు.ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం మల్లన్న ఆలయానికి శివరాత్రి సమయంలో భక్తులు భారీగా తరలివస్తారు. వచ్చే (ఫిబ్రవరి) నెల 19 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు మహాశివరాత్రి బ్రహోత్సవాలు జరగనుండగా.. భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి కీలక వ్యాఖ్యలు చేశారు. శ్రీశైలం మల్లన్న క్షేత్రానికి నడక మార్గంలో వచ్చే భక్తుల కోసం మొత్తం 46 కిలో మీటర్ల పొడవున.. వెంకటాపురం-కైలాస ద్వారం, పెచ్చెరువు- భీముని కొలను మార్గంలో 11 ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ సభ్యులతో సేవలు అందించబోతున్నట్లు తెలిపారు. నడక మార్గంలో వచ్చే భక్తులకు దారి పొడవునా మంచినీటితో పాటుగా.. రెండు అంబులెన్సుల్ని, మెడికల్ టీమ్‌లు అందుబాటులో ఉంటాయన్నారు.శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. రోజులో మూడు విడతలుగా నిర్ణీత సమాయాల్లోనే వీఐపీలను దర్శనాలకు అనుమతిస్తామన్నారు. బ్రహోత్సవాల సమయంలో.. ప్రతిరోజు కేవలం రెండు గంటల సమయం మాత్రమే వీఐపీలకు కేటాయిస్తామన్నారు. ఉదయం 6.30 నుంచి 7.30 వరకు.. అలాగే మధ్యాహ్నం 12.30 నుంచి 1 గంట వరకు.. రాత్రి 7 నుంచి 7.30 గంటల వరకు మూడు విడతల్లో ప్రత్యేక క్యూలైన్ల ద్వారా వీఐపీ దర్శనాలకు అవకాశం ఉంటుందన్నారు. అలాగే శివమాలధారుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తామని.. ఈసారి బ్రహ్మోత్సవాల సమయంలో సత్రాల దగ్గర కూడా కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. మొత్తం 22 కౌంటర్ల ద్వారా 37 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.శ్రీశైలంలోని వసతి సముదాయాలు, సత్రాలలో మొత్తం 4,153 గదులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ గదుల్ని సామాన్య భక్తులకే కేటాయిస్తామని.. ఏపీఎస్ ఆర్టీసీ బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి 800 బస్సులు నడుపుతుందని చెప్పారు. వీటితో పాటుగా అదనంగా తెలంగాణ నుంచి 500, కర్ణాటక నుంచి 600 బస్సులు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. శ్రీశైలంకు సొంత వాహనాల్లో వచ్చేవారి కోసం పది ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నామని.. మొత్తం 5వేల కార్లు పార్క్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. శ్రీశైలం బ్రహ్మోత్సవాల సమయంలో 3వేలమంది పోలీసులు.. మరో 3వేలమంది ఇతర శాఖల అఆధికారులు, ఉద్యోగులు విధుల్లో ఉంటారన్నారు.శ్రీశైలం బ్రహోత్సవాల సమయంలో వచ్చే చిన్న పిల్లలు తప్పిపోకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీని కోసం చిన్నారుల చేతికి ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్ కలిగిన కంకణాలు వేస్తామన్నారు. అలాగే విధుల్లో ఉండే ఉద్యోగులకు కూడా క్యూఆర్ కోడ్ ఉండే ఐడీ కార్డులు జారీ చేస్తామన్నారు. డిజిటల్ పాస్‌లు కూడా ఇస్తామన్నారు. బ్రహోత్సవాల కోసం 550 సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. పారిశుద్ధ్యం కోసం 195 మంది పురపాలక, 800 మంది పంచాయతీరాజ్ పారిశుద్ధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతామన్నారు.

# శ్రీవారి ఆలయ హుండీలో భారీగా రూ.2వేల నోట్లు..



గుంటూరు : గుంటూరు జిల్లా తెనాలిలో విచిత్రమైన సన్నివేశం కనిపించింది. వైకుంఠపురం ఆలయ హుండీ లెక్కింపులో భారీగా రూ.2వేల నోట్లు ప్రత్యక్షం అయ్యాయి. హుండీలో డబ్బుల్ని లెక్కిస్తున్న సమయంలో.. ఈ నోట్లు కనిపించాయి. అధికారులు, లెక్కింపు సిబ్బంది అవాక్కయ్యారు. ఈ రూ.వేల నోట్లు 2023లోనే రద్దైన సంగతి తెలిసిందే. ఈ మధ్యకాలంలో బయట కనిపించని నోట్లు హుండీలోకి ఎలా వచ్చాయని అందరూ చర్చించుకుంటున్నారు.గుంటూరు జిల్లాలోని వెంకటేశ్వర్వస్వామి ఆలయం హుండీలో భారీగా కరన్సీ కట్టలు బయటపడ్డాయి. తెనాలి సమీపంలోని వైకుంఠపురంలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ఉంది. గురువారం రోజు ఆలయ అధికారులు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు, భక్తుల సమక్షంలో హుండీలో భక్తులు సమర్పించిన కానుకల్ని లెక్కించారు. అయితే హుండీలో కొన్ని కరెన్సీ నోట్లు కనిపించాయి.. అవి మొత్తం రద్దైన రూ.2వేల నోట్లుగా గుర్తించారు. ఆ కరెన్సీ మొత్తం లెక్కించగా.. రూ.2 వేల నోట్లు 122 (రూ.2.44లక్షలు) ఉన్నట్లు గుర్తించారు. 2023లో రద్దయిన రూ.2వేల నోట్లు హుండీలో ప్రత్యక్షం కావడం కలకలంరేపింది. ఈ రూ.2వేల నోట్లను జాగ్రత్త చేసినట్లు ఆలయ ఈవో తెలిపారు.వైకుంఠపురం శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం హుండీలో.. మొత్తం రూ.52,45,169 నగదు, అన్నదానం హుండీ లో రూ.90,560 నగదు, 81.40 గ్రాముల బంగా రం , 560.440 గ్రాముల వెండిని భక్తులు కానుకలగా సమర్పించారు. ఈ నగదుతో పాటుగా ఇరాన్ కరెన్సీ 200 రియాల్స్, జాంబియా 50 క్వాచ్చా, ఆస్ట్రేలియా డాలర్లు 20, అమెరికన్ డాలర్లు 15, యూకే ఫౌండ్లు ఐదు, నేపాల్ రూ.5, ఖతార్‌కు చెందిన రియాల్స్ ఐదు ఉన్నాయి. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కుంభం సాయిబాబు, సభ్యులు బొద్దులూరి సరస్వతి, కురగంటి సునీత, దేవరకొండ వెంకటరమణ, మావులూరి శ్రీనివాస్, ముంతా ప్రసాద్, బట్టు దుర్గారావు, ఎక్స్‌అఫీషియో మెంబర్ అళహరి రవికుమార్ ఉన్నారు.కేంద్రం 2023, మే 19న రూ. 2 వేల నోట్లను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. వెంటనే జనాలు తమ దగ్గర ఉన్న రూ. 2 వేల నోట్లను బ్యాంకుల్లో డిపాజిట్ చేశారు.. కొందరు ఆర్బీఐ కార్యాలయాల్లో ఎక్ఛేంజ్ చేసుకున్నారు. ఇదిలా ఉంటే 2023 మే నుంచి ఇప్పటివరకు 98.12 శాతం రూ.2వేల నోట్లు వెనక్కి వచ్చినట్లు ఆర్బీఐ రెండు రోజుల క్రితం తెలిపింది. అంతేకాదు ఇంకా రూ. 6691 కోట్ల మేర విలువైన రూ. 2 వేల నోట్లు ప్రజల దగ్గరే ఉన్నాయట.

# జగన్ పై కోపంతో చంద్రబాబును రెచ్చగొడుతున్న షర్మిల? ఒక్కదెబ్బకు రెండు..!



అమరావతి : ఏపీలో గత ఎన్నికలకు ముందు అన్న వైఎస్ జగన్ పై సమరం మొదలుపెట్టిన పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల దాన్ని ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. అంతే కాదు రోజురోజుకీ మాటల దాడి పెంచుతున్నారు. జగన్ ను తిరిగి జైలుకు పంపడమే లక్ష్యంగా ఆమె ఇప్పుడు సీఎం చంద్రబాబును రెచ్చగొట్టే పనిలో బిజీగా ఉన్నట్లు కనిపిస్తున్నారు. అయితే షర్మిల లక్ష్యమేంటి ? అన్నపై పంతంతో చంద్రబాబును ఏ విషయంలో రెచ్చగొడుతున్నారో ఓసారి చూద్దాం..గతంలో ఎన్నికలకు ముందు బాబాయ్ వివేకానందరెడ్డి హత్య విషయంలో ఆయన కుమార్తె సునీతతో కలిసి జగన్ ను పూర్తిగా టార్గెట్ చేసిన షర్మిల.. ఇప్పుడు ఎన్నికలు ముగిసిన తర్వాత బయటపడిన అదానీ సోలార్ ఒప్పందం విషయంలో తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అటు అదానీని, ఇటు వైఎస్ జగన్ ను వదలకుండా ఆమె విమర్శలకు దిగుతున్నారు. అయితే వీరిపై విమర్శల వరకూ అయితే సరే, కానీ ఇప్పుడు వీరిపై చర్యలు తీసుకోవాలంటూ చంద్రబాబుపై ఒత్తిడి పెంచుతున్నారు. గతంలో కుదిరిన సెకీ ఒప్పందం విషయంలో జగన్ కు అదానీ లంచాలు ఇచ్చినట్లు అమెరికా కోర్టు నిర్ధారించినా చంద్రబాబు చర్యలు తీసుకోవడం లేదనేది షర్మిల ఆవేదన. ఇదే అంశాన్ని మళ్లీ మళ్లీ ప్రస్తావిస్తూ ఆమె విమర్శలు, ట్వీట్లు చేస్తున్నారు. తాజాగా చేసిన ట్వీట్ లోనూ అదానీ డీల్ పై చంద్రబాబు గారికి కచ్చితమైన సమాచారం కావాలట, సమాచారం ఉంటే చర్యలు తీసుకుంటారట, బాబు గారి మాటలు ఈ దశాబ్ధపు అతి పెద్ద జోక్ అంటూ షర్మిల రెచ్చిపోయారు.అక్కడితే ఆగకుండా నాడు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ ఒప్పందాలపై కోర్టుకి వెళ్లారని చంద్రబాబును ప్రశ్నించారు. అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారని నిలదీశారు. అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టీ కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని ఎందుకు చెప్పారని అడిగారు. తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారు అని ఎందుకు ఆరోపణలు చేశారంటూ కడిగేశారు. ఇప్పుడు ఈ ప్రశ్నలకు చంద్రబాబు వద్ద సమాధానం లేదు. జగన్ కు తెలిసినా స్పందించరు.%ఇదంతా చూస్తుంటే అదానీని ఇప్పటికే టార్గెట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అనధికారిక బాస్ రాహుల్ గాంధీ దృష్టిలో మంచి మార్కులు కొట్టేయడమే కాకుండా చంద్రబాబు, జగన్ ను ఒకేసారి టార్గెట్ చేసి రాజకీయంగా కుదురుకోవాల నేది షర్మిల ప్లాన్ గా చెప్తున్నారు. అయితే దీనిపై చంద్రబాబు నోరు మెదపనంతవరకే ఏదైనా. ఒకసారి మాట్లాడితే మాత్రం షర్మిలకు అవకాశం ఇచ్చినట్లే.

# తిరుమలలోని ఆ భవనాల పేర్లు మార్పు.. ముందుగా టీడీపీ ఎంపీ పేరు మార్చేశారు




అమరావతి : టీటీడీ ఇటీవల పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోగా.. ఇప్పుడు ఆ నిర్ణయాన్ని అమలు చేస్తోంది. టీటీడీ తిరుమలలో దాతల సహకారంతో నిర్మించిన అతిథి గృహాల భవనాల పేర్లను మార్చేస్తోంది. ఈ మేరకు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిర్మించిన భవనం పేరు మార్చేశారు. త్వరలోనే మిగిలిన భవనాల పేర్లను మారుస్తామని టీటీడీ చెబుతోంది. పూర్తి వివరాలు ఇవే.టీటీడీ పాలకమండలి తిరుమలలో దాతల సహకారంతో నిర్మించిన అతిథి గృహాల (గెస్ట్ హౌస్‌లు)కు కీలక నిర్ణయం తీసుకుంది. కొండపై గతంలో ఈ భవనాలకు ఆయా సంస్థలు, వ్యక్తుల పేర్లు ఉన్నాయి.. అయితే ఆ పేర్లు మార్చాలని పాలకమండలి ఇటీవల నిర్ణయించింది. ఈ మేరకు పేర్లు మార్చడం మొదలైంది.. ముందుగా నెల్లూరు టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీటీడీ పాలకమండలి సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల విరాళంతో తిరుమలలో లక్ష్మీ వీపీఆర్ భవనాన్ని నిర్మించిన సంగతి తెలిసిందే. అయితే ఈ భవనం పేరును లక్ష్మీ వీపీఆర్ భవనం బదులుగా.. లక్ష్మీ భవన్‌గా మార్చారు. అలాగే ఇదే తరహాలో తిరుమలలో దాతల సహకారంతో నిర్మించిన 45 అతిథి గృహాలకు వ్యక్తిగత పేర్ల స్థానంలో ఆధ్యాత్మిక, ధార్మిక పేర్లుగా మార్చనున్నారు. ఇప్పటికే పలువురు దాతలు ఈ పేర్లు మార్చేందుకు అంగీకారం తెలియజేశారు.

**తిరుమలలో ముగిసిన అధ్యయనోత్సవాలు**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గత ఏడాది డిసెంబరు 30వ తేదీ నుండి జరిగిన అధ్యయనోత్సవాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలోని రంగనాయకుల మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని వేంచేపు చేసి దివ్యప్రబంధ గోష్టి నిర్వహించారు. గత 25 రోజులుగా శ్రీవారి ఆలయంలో శ్రీవైష్ణవ జీయంగార్లు 12 మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను గోష్ఠిగానం ద్వారా ప్రతి రోజు స్వామివారికి నివేదించారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4 వేల పాశురాలను పారాయణం చేశారు. గురువారంనాడు అధ్యయ నోత్సవాల్లో చివరిరోజు కావడంతో "తన్నీరముదు" ఉత్సవం నిర్వహించారు. అధ్యయనోత్సవాలు ముగిసిన అనంతరం మరుసటిరోజు అనగా జనవరి 24న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు దక్షిణ మాడ వీధిలోని శ్రీ తిరుమలనంబి ఆలయానికి వేంచేస్తారు.

**ఘనంగా తిరుమలనంబి తన్నీరముదు ఉత్సవం**

శ్రీ వైష్ణవ భక్తాగ్రేసరుడు, శ్రీవేంకటేశ్వరుని సేవలో తన జీవితాన్ని అర్పించిన మహనీయుడైన శ్రీ తిరుమలనంబి స్మృత్యర్థం ప్రతి ఏడాదీ నిర్వహించే తన్నీరముదు ఉత్సవం తిరుమలలో గురువారం ఘనంగా జరిగింది. సాయంత్రం సహస్ర దీపాలంకార సేవ అనంతరం శ్రీ మలయప్పస్వామివారు తిరుమాడ వీధి ఆలయ ప్రదక్షిణముగా వాహన మండపానికి వేంచేపు చేస్తారు. తిరుమలనంబి ఆలయం నుండి ప్రదక్షిణగా తిరుమలనంబి వంశీకులు శిరస్సుపై బిందెలతో ఆకాశగంగ తీర్థాన్ని వాహన మండపానికి తీసుకొస్తారు. అనంతరం వేదమంత్రోచ్చారణ నడుమ జీయర్ స్వాములు, ఆచార్య పురుషులు, ప్రబంధ పండితులు పవిత్ర తీర్థజలంతో ఆలయంలోకి వేంచేపు చేశారు.అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి మూలవిరాట్టు పాదాలపై అమరి ఉన్న బంగారు తొడుగునకు పవిత్ర ఆకాశగంగ జలంతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా తిరుమలనంబి రచించిన తిరుమొళి పాశురాలను పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు డీఏ - రైతు భరోసా అమలు ముహూర్తం ఫిక్స్..!

అమరావతి : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాల దిశగా కసరత్తు చేస్తోంది. ఫిబ్రవరి 6న ఏపీ మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఈ భేటీలో ఎన్నికల హామీలతో పాటుగా పాలనా పరంగా కొత్త నిర్ణయాలకు ఆమోద ముద్ర వేయనున్నారు. అందులో భాగంగా ఈ సారి సమావేశంలో ఉద్యోగుల అంశాల పైన చర్చ చేసి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కేంద్రం 8వ పీఆర్సీ కమిషన్ పై నిర్ణయం తీసుకోవటం తో ఏపీ ప్రభుత్వం పైన ఒత్తిడి పెరుగుతోంది. ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన తో పాటుగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల పైన చర్చించనున్నారు.

**ఏపీ కేబినెట్ భేటీ** : ఏపీ మంత్రివర్గ సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఫిబ్రవరి 6న సచివాలయంలో జరిగే భేటీలో పలు కీలక అంశాలు ప్రస్తావనకు రానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటనతో పాటుగా ఏపీలో పెట్టుబడుల పైన జరిగిన చర్చల గురించి వివరించే అవకాశం ఉంది. అదే విధం గా పారిశ్రామిక ప్రోత్సాహకాలు, అమరావతి నిర్మాణం, పోలవరం డయా ఫ్రమ్‌వాల్ నిర్మాణం పైనా చర్చించనున్నారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రవేశ పెట్టే బడ్జెట్ పైన చర్చించి.. రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ పైనా నిర్ణయం తీసుకోన్నారు.

**ఉద్యోగులకు డీఏ** : ఇక, ఏపీలో వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశం పన చర్చించి కేబినెట్ ఆమోద ముద్ర వేయనుంది. ఈ సారి సమావేశంలో ఉద్యోగుల అంశాల పైన కేబినెట్ ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఉద్యోగుల కు దాదాపు రూ 26 వేల కోట్ల మేర వివిధ చెల్లింపులు బకాయి ఉన్నాయి. అందులో కొంత మేర చెల్లించేందుకు ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. పెండింగ్ డీఏల పైన ఈ సమావేశంలో చర్చించటంతో పాటుగా ఒక విడత చెల్లింపుకు ఆమోదించే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే విధంగా పీఆర్సీ ఏర్పాటు పైన చర్చ ఉంటుందని భావిస్తున్నారు.



**అన్నదాత సుఖీభవ నిధులు** : అదే విధంగా కూటమి అధికారంలోకి వస్తే రైతు భరోసా నిధులు రూ 20 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ అమలు ముహూర్తం ఖరారు చేయనున్నారు. తాజాగా ఈ పథకం కింద ఎంత మంది రైతులకు నిధులు జమ చేయాల్సి ఉంటుందనే లెక్కలు తేల్చింది. కాగా, కేంద్రం పీఎం కిసాన్ సమ్మాన్ తో కలిపి ఈ పథకం నిధులు జమ చేయాలని భావిస్తోంది. వచ్చే నెలలో అమలు చేసేందుకు సన్నాహాలు ప్రారంభించింది.ఖాతాల్లో నిధుల జమ తాము అధికారంలోకి వస్తే ప్రతీ రైతుకు ఏటా రూ 20 వేలు చొప్పున ఆర్ధిక సాయం చేస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. గతంలో రతు భరోసా పేరుతో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకానికి 'అన్నదాతా సుఖీభవ' గా పేరు మార్చారు. ఫిబ్రవరిలోనే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసేలా ముహూర్తం ఫిక్స్ చేసే ఛాన్స్ కనిపిస్తోంది. అమ్మఒడి వచ్చే ఆర్థిక సంవత్సరంలో అమలు చేయనున్నారు. దీంతో, ఈ కేబినెట్ భేటీలో తీసుకునే నిర్ణయాల పైన ఆసక్తి నెలకొంది.

# ప్రధాని మోదీకి చంద్రబాబు కీలక ప్రతిపాదన..!

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ చేరుకున్నారు. దావోస్ కేంద్రంగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు ద్వారా ప్రపంచ వేదికపై ఏపీలో పెట్టుబడుల కోసం పలు ప్రముఖ సంస్థలను ఆహ్వానించారు. ఆ తరువాత ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి ఈ రోజు పలువురు కేంద్ర మంత్రులను కలవనున్నారు. ప్రధానితోనూ కలిసే అవకాశం ఉంది. ఈ సమయంలో చంద్రబాబు కీలక ప్రతిపాదన చేసేందుకు సిద్దమయ్యారు. కేంద్ర బడ్జెట్ వేళ చంద్రబాబు ప్రతిపాదన ఏపీకి కీలక మలుపుగా మారనుంది.



**ఢిల్లీలో చంద్రబాబు**

దావోస్ పర్యటన ముగించుకున్న చంద్రబాబు నేడు ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలవనున్నారు. దావోస్ వేదికగా పలువురు పారిశ్రామిక వేత్తలతో చంద్రబాబు సమావేశాలు నిర్వహించారు. ప్రభు త్వ పాలసీలు, అవకాశాలు, ఆలోచనలను వివరించి పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజ సంస్థలకు ఆహ్వానం పలికారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో చంద్రబాబు భేటీ కానున్నారు. ప్రధానితోనూ కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సమావేశాల్లో ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1న ప్రవేశ పెట్టనున్న 2024-25 వార్షిక బడ్జెట్ లో కేటాయింపుల కోసం చర్చలు చేయనున్నారు.బడ్జెట్ వేళ చర్చలు : ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు నిధుల అంశాన్ని కేంద్రం వద్ద ప్రస్తావించనున్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే నిధుల్లో సగం కేంద్రం కేటాయించాలని చంద్రబాబు కోరుతున్నారు. మిగిలిన నిధులను ఇతరత్రా మార్గాల ద్వారా సేకరించాలని చంద్రబాబు ఆలోచనగా తెలుస్తోంది. అందులో భాగంగా ఈ రోజు పర్యటనలో ఆర్థిక, జలవనరుల శాఖ మంత్రులను కలిసి ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రతిపాదన లు అందించనున్నారు. వ్యవసాయ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రులతో నూ భేటీ కావాలని చంద్రబాబు నిర్ణయించారు.

**కీలక ప్రతిపాదన**

ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం 12 గంటలకు మాజీ రాష్ట్రపతి రాం నాథ్ కోవింద్‌ని మర్యాదపూర్వకంగా కలుస్తారు. అనంతరం కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో భేటీ తరువాత విజయవాడ బయలుదేరనున్నారు. సమయం ఇస్తే పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని సైతం సీఎం చంద్రబాబు కలిసే అవకాశం ఉంది. అయితే, కేంద్రం నుంచి మద్దతు కోరుతున్న వేళ.. ఈ సారి బడ్జెట్ కేటాయింపు పైన ఏపీ ప్రభుత్వం భారీ అంచనాలతో ఉంది. దీంతో, ఇప్పుడు చంద్రబాబు మరోసారి ఏపీ అవసరాలను ఈ రోజు సమావేశాల్లో కేంద్రానికి నివేదించనున్నారు. మరి , కేంద్రం ఈ సారి బడ్జెట్ లో ఏపీకి ఎలాంటి కేటాయింపులు చేస్తుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# Budget 2025: A roadmap to empower farmers and reignite rural India

The Budget must go beyond promises—it must deliver feasible solutions to secure livelihoods, strengthen rural demand and bridge the rural-urban divideFinance Minister Nirmala Sitharaman gears up to present the Union Budget 2025-26 on February 1, the nation stands at a pivotal crossroads. With GDP growth projected to dip to a four-year low of 6.4 per cent in FY 2024-25, the spotlight turns to revitalising the rural economy, a cornerstone of the country's consumption-driven progress.The urgent call for agricultural reforms has grown louder, fueled by ongoing farmer protests, including the fast-unto-death by 70-year-old farmer leader Jagjit Singh Dallewal at Punjab's Khanauri border, which has captured national attention, demanding a legal guarantee for Minimum Support Price (MSP). Agriculture, which employs nearly 45 per cent of the country's workforce and sustains over 60 per cent of its rural population, is at a breaking point. Stagnant productivity, declining incomes, and policy neglect have left farmers in crisis. This Budget cannot be limited to lofty promises—it must deliver practical solutions to secure livelihoods, strengthen rural demand, and narrow the rural-urban divide.

Revitalising agriculture is not just an economic necessity but a moral obligation to foster inclusive growth.Here's how Budget 2025 can introduce transformative measures to bolster the agricultural sector and ensure rural spending—currently contributing 60 per cent of total consumption —fuels India's economic resurgence.

1. Boost Agriculture Budget and Research

The allocation for agriculture and allied sectors constitutes only 3 per cent of the Union Budget, which needs to be raised to at least 7.5%. Unspent funds in this category should be carried forward to address critical gaps in research, education, and infrastructure for crop storage and processing. Investing in agricultural research institutions to develop climate-resilient crop varieties and sustainable farming techniques can enhance productivity. Encouraging public-private partnerships in agrarian innovation can further drive the sector's growth.

2. Provide Legal Backing to MSP

The persistent demand for Minimum Support Price (MSP) with legal guarantees highlights



the sector's vulnerabilities. Implementing the MS Swaminathan Commission's recommendation of setting MSP at C2 (comprehensive cost of production) +50 per cent and granting it legal status can ensure private buyers do not exploit farmers. This reform would not put a significant financial strain on the government but could protect farmers from distress sales. Furthermore, creating a robust monitoring mechanism to enforce MSP and extending its coverage to more crops can improve farmers' incomes. Enhancing the transparency of procurement processes through digital platforms and integrating MSP enforcement with local market committees can also make the system more reliable.

3. Enhance PM-KISAN Support

The Rs 6,000 annual support to around 10 crore small and marginal farmers under PM-KISAN to help meet their working capital needs, unchanged since its launch in 2018, has not kept pace with inflation. However, with inflation averaging 6 per cent over the past six years. The government should consider doubling this support to Rs 12,000 annually to address farmers' growing financial needs.This increase could significantly impact small-marginal farmers, who struggle to meet their expenses amid rising input costs for seeds, fertilisers, and irrigation.

4. Transform the Kisan Credit Card (KCC)

The KCC scheme provides short-term loans with an interest subsidy for up to Rs 3 lakh. However, the rigid repayment schedule often forces farmers to rely on private moneylenders to meet short-term cash requirements.

A more farmer-friendly approach would be to convert KCCs into running overdraft accounts, increase the credit limit to Rs 10 lakh, and cap interest rates at 4 per cent. Removing usage restrictions on loans would further empower farmers to make long-term agricultural investments. Additionally, simplifying the KCC application process and enhancing awareness through rural outreach programs can improve access to credit. Expanding the scheme to include sharecroppers, tenant farmers, and farm labourers can promote financial inclusion in agriculture.

5. Introduce a Pension Scheme for Small Farmers

India's farmers lack a robust social security net. A non-contributory pension of Rs3,000 per month for small and marginal farmers aged 60 and above, owning up to 2 hectares of land, could provide much-needed financial security. Contributions from state governments could further augment this scheme. Implementing such a pension system can alleviate poverty among elderly farmers and reduce their dependence on family support.

6. Strengthen Animal Husbandry and Dairy Sectors:

Livestock contributes over 25 per cent to agricultural GDP but suffers from fluctuating milk prices and restrictive cattle rearing and trade policies.

A simple yet impactful step would be legally mandating private dairies to match or exceed the milk procurement prices set by cooperatives like Amul.

Additionally, incorporating milk and eggs into the mid-day meal scheme can improve farm incomes while tackling malnutrition among children.

Promoting cattle insurance schemes and increasing budgetary allocation for veterinary services can enhance livestock productivity. Encouraging the adoption of modern technologies like artificial insemination and genetic improvement can further boost the sector's contribution to rural livelihoods.

7. Reform Fertiliser Subsidy Policies

The current system treats fertiliser subsidies as farmer benefits but deducts the subsidised amount while calculating MSP. This practice lowers farmers' actual remuneration. MSP calculations should instead consider the market price of inputs, ensuring fairer returns for farmers.The government could also promote balanced fertiliser use by incentivising organic farming practices and providing subsidies for bio-fertilisers. A shift towards a direct benefit transfer system for fertiliser subsidies can reduce leakages and ensure benefits reach the intended beneficiaries.

8. Simplify Crop Insurance

The PM Fasal Bima Yojana requires farmers to navigate complex procedures to claim compensation. The government should shoulder the entire premium initially, including the state's share, and simplify the claim process. This would reduce the administrative burden on farmers while ensuring timely compensation for crop losses.Leveraging technology like satellite imagery and AI-driven risk assessment models can streamline the verification process and minimise disputes. Expanding insurance coverage to include post-harvest losses and natural calamities can make the scheme more comprehensive and farmer-friendly.

9. Reassess Inflation Control Policies

Policies like export bans, stock limits on agricultural produce, and the Food Corporation of India (FCI) dumping grains at below-market prices undermine farmers' profitability. These interventions should be re-evaluated to balance inflation control with fair returns for farmers. Encouraging exports of surplus produce and ensuring better storage infrastructure can reduce post-harvest losses.

Developing a decentralised agricultural pricing system driven by real-time market data can align domestic policies with global demand trends. A Vision for Fairness and Growth India's agricultural sector has long been the backbone of its economy, yet farmers have faced systemic neglect and economic disparity.

Over the last decade, the government has written off Rs12.30 lakh crore in big corporate loans, while farmers continue to struggle under mounting debt (Rs 18 lakh crore) and policies that fail to guarantee fair prices for their produce.The 2025 Budget presents an opportunity to correct these imbalances. By addressing these critical issues, the government can improve farmers' lives, spur rural demand, catalyse GDP growth and lay the foundation for a more equitable and sustainable agricultural future. It's time to honour the farmers who feed the nation by delivering the support they deserve.

# India's Foreign Policy: Championing the Global south

India's approach balances national priorities with global responsibilitiesIndia's External Affairs Minister S Jaishankar attended the US presidential inauguration earlier this week. President Trump's inauguration by itself is an epochal moment for global international relations. India outlined its foreign policy approach a few days ago, during EAM's address at Nani Palkivala's memorial lecture. He mentioned that India's foreign policy in 2025 reflects a deepening commitment to multilateralism, but also recognises the competitive realities of a shifting global order. The nation has embraced issue-based partnerships with major groupings like the Quad, BRICS, and the India-Middle East-Europe Economic Corridor (IMEC). India's ability to balance multiple memberships and partnerships underscores its evolving diplomatic strategy, driven by a pragmatic approach to international relations.At the heart of India's foreign policy is a strong solidarity with the Global South, rooted in post-colonial values of independence, sovereignty and resistance to external pressures. This unique perspective sets India apart from traditional alliance structures, as it champions the rights of developing nations while pursuing its strategic interests. While India continues to engage in global dialogues, it maintains its core principle of non-alignment and the freedom to choose partners based on national priorities. Recent shifts in India's domestic policies—across politics, economics and security—have influenced its foreign relations.Notably, India's relationship with the United States has transformed, moving past historical hesitations to embrace a deeper strategic partnership. This cooperation spans security, technology, trade, and science, benefiting both nations. India's diaspora also plays a crucial role, acting as a living bridge to enhance bilateral ties. Despite occasional policy shifts in the US, the foundation for a robust relationship is now firmly established. However, India's engagement with China remains a complex challenge. As the two largest Asian nations with over a billion people each, their dynamic is shaped by historical disputes and differing political systems.



The boundary issue, exacerbated by tensions since 2020, continues to complicate bilateral relations. The guiding principles for India's approach to China are mutual respect, sensitivity, and shared interests, with an emphasis on long-term stability and a multi-polar Asia. In the Indo-Pacific, India has extended its Act East policy, fostering deeper relationships with Japan, Australia and ASEAN countries, and strengthening the Quad alliance.This partnership has progressed in areas such as climate action, maritime security, and digital connectivity. Similarly, India's collaboration with Russia remains a pillar of its foreign policy, with growing economic ties and shared strategic interests. India advocates for diplomacy in addressing global challenges, such as the Ukraine conflict, and seeks to provide solutions to global problems, including food security and climate change.It has assisted smaller neighbours during crises, including the 2023 financial support to Sri Lanka, reinforcing its role as a regional leader. However, India's relationship with Pakistan remains strained due to ongoing cross-border terrorism. India is also engaged in strengthening ties with Myanmar and Afghanistan, maintaining its people-to-people connections despite political complexities. India's global ambitions are reflected in its increasing role in international organisations. As a proponent of multilateral reform, India has pushed for changes in the United Nations, advocating for greater representation of the Global South. It also leads initiatives such as the International Solar Alliance and Coalition for Disaster Resilient Infrast ructure. These efforts highlight India's growing responsibility as a global power, dedicated to addressing pressing issues like climate change, digital governance, and humanitarian crises.

# Can suspending commodity derivatives rein in food price

The debate over whether speculative trading in futures commodity markets drives food price inflation remains unresolved in India and across AsiaWhile there are several concerns in India and across Asia, certain policy and key opinion circles that food price inflation is catalysed or influenced somehow by speculative trading in the futures commodity markets. Even while opinions are divided in policy circles and among economists who have studied and examined the nature of the relationship between food inflation and commodity and derivative futures trading contracts, and no empirical evidence hitherto seems to have been found despite numerous studies undertaken in India.It would be worth mentioning that a detailed empirical research study conducted by leading researchers from the Indian Institute of Management Udaipur specifically studied three suspension events in India of futures traded commodities, which led the researchers to firmly state that the counterfactual for each of the examined episodes confirms that even in the absence of trading suspensions, food prices or inflationary trends would have followed their dynamic path.Any upward price volatility could ostensibly be the effects or countereffects of various extraneous domestic or global (especially geopolitical) factors. It is also equally understandable and natural for any governing policy institution to be both fully cognisant and mindful of food price inflationary trends, and the fact that rising food prices can have a cataclysmic effect on food security and thus, by extension could have substantive socio-economic impact.Successive policy establish-





ments and ecosystems have always been overly cautious, ever since futures trading commodity derivatives exchanges were established in the early 2000s. Despite the mandate of such commodity exchanges that futures trading contracts encourage effective and fair price discovery and risk hedging, which consequently safeguards the commodity value chain from price risk which is a result of a fundamental play between demand and supply the apprehensions concerning these market-driven tools continued to remain, manifesting itself the way of multiple instances of suspensions on certain commodity derivative contracts.While trading suspensions have been a constant feature since 2007-2008, under the advisement of the price monitoring mechanisms and agencies within the government policy ecosystem, there never has been an occasion when suspensions of commodity trading exceeded more than a year in a single stretch, barring the odd 'sensitive' food commodity. So as a commodity markets expert, with a domestic and world view of ongoing trading in global commodity markets, one begs to specifically ask - Do derivatives trading suspensions really rein in food price inflation?Researchers have constantly alluded to synthetic control methodologies to apply to their studies for studying specific suspensions, their findings fairly and comprehensively conclude and determine that there is no empirical evidence that derivatives suspension had any impact whatsoever on food prices.On the contrary, from specific instances studied, such as those of Bengal Gram (Chana) in August 2021 and Mustard Seed Derivatives in October 2021, analysis from the said report from IIM Udaipur shows that prices of both commodities, Chana and mustard oil, would have continued on the same price trend path even without the suspension.To specifically quote a potent segment of the said study – it clearly articulates that the conducted research does not find any role of futures market trading on price changes, nor does it find any empirical evidence of the impact of suspension of trade on price behaviour in the period after suspension. Rather, the analysis shows that prices of commodities such as mustard oil would have had a similar trend even without the suspension. Furthermore, the study finds that before the suspension futures market had a dominant share of 64 per cent in discovering the true and fair price of the mustard seed commodity derivative.The study goes on further to articulate that commodity derivative suspensions hurt genuine participants discourage the growth of domestic agri-derivatives markets and resultantly impact the growth of price hedging prospects of the commodity value chain including CBBOs (Cluster Business Organisations) and FPOs (Farmer Producer Organisations), while consequently hurting the value realisation and income levels of farmers.It also adversely impacts India's position in providing a global price benchmark, despite the country being a major producer and consumer of several agricultural commodities. Needless to say, as an active observer of the Indian agri-based commodity trading ecosystem, it behove advocacy and argument that summary commodity suspensions as a method to arrest or contain food price inflation should not be adopted and further the suspension of futures trading contracts of agricultural commodity derivatives must be revoked. In closure, one must say emphatically that the development of the agri-derivatives market is supported in India, which in turn will lead to fair price discovery and transparent hedging of price risks, eventually creating a positive socio-economic impact for farmers and the agri-ecosystem in India.


## CHANGE OF NAME

ILAKSHMINARAYANA REDDY M S|O ANJI REDDY. WB 6-1-89a,Ward 34,Darivada Kothapalem(vill) Bapatla (post) (Tehsil),Bapatla (post), Andhra Pradesh(state), pin-522101.I have changed my name LAKSHMI NARAYANA REDDY M to LAKSHMI NARAYANA REDDY M. Iwill be infor med New Name LAKSHMI NARAYANA REDDY M for all concerned.







# అందుకే సిరాజ్ రంజీ ట్రోఫీ ఆడటం లేదు



ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీ 2024-25 సెకండ్ ఫేజ్ బుధవారం ప్రారంభమైంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) నయా రూల్‌తో ఇంటర్నేషనల్ స్టార్ ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చారు. 10 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ముంబై తరఫున రంజీ ట్రోఫీలోకి రీఎంట్రీ ఇచ్చారు.అతనితో పాటు యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, శుభ్‌మన్ గిల్ రంజీ మ్యాచ్ ఆడారు. మెడ నొప్పితో విరాట్ కోహ్లీ.. రంజీ మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. వెన్ను నొప్పితో బాధపడుతున్న జస్‌ప్రీత్ బుమ్రా కూడా రంజీ ట్రోఫీ ఆడటం లేదు. ప్రస్తుతం అతను విశ్రాంతి తీసుకుంటున్నాడు.ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపిక చేసిన జట్టులో చోటు దక్కించుకోని టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్ మాత్రం రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆడలేదు. హైదరాబాద్ తరఫున అతను ఆడాల్సి ఉన్నా.. బుధవారం హిమాచల్ ప్రదేశ్‌తో ప్రారంభమైన మ్యాచ్‌లో బరిలోకి దిగలేదు.ఛాంపియన్స్ ట్రోఫీ 2025 జట్టులో చోటు కోల్పోయిన అనంతరం హైదరాబాద్ జట్టుతో కలిసి ప్రాక్టీస్ ప్రారంభిం చిన సిరాజ్ అందుకు సంబంధించిన వీడియోలను అభిమానులతో పంచుకున్నాడు. 'రెస్ట్, రీస్టార్ట్, రీ ఫోకస్'అనే క్యాప్షన్‌తో జిమ్ వర్కౌట్ ఫొటోలను షేర్ చేశాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కూడా సిరాజ్ బౌలింగ్ ప్రాక్టీస్ సంబంధించిన వీడియోలను పంచుకు ంది.దాంతో సిరాజ్.. హిమాచల్ ప్రదేశ్‌తో జరిగే రంజీ మ్యాచ్ ఆడుతారని అంతా భావించారు. కానీ అతను బరిలోకి దిగలేదు. అయితే బీసీసీఐ మెడికల్ టీమ్ సూచనలతోనే సిరాజ్ ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తర్వాత వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా సిరాజ్‌కు బోర్డ్ రెస్ట్ ఇచ్చింది. ఈ క్రమంలోనే అతను హిమాచల్ ప్రదేశ్‌తో జరుగుతున్న మ్యాచ్ ఆడటం లేదు. విదర్భతో జనవరి 30 నుంచి ప్రారంభమయ్యే రంజీ మ్యాచ్‌లో బరిలోకి దిగనున్నాడు.ఎలైట్ గ్రూప్-బీలో భాగంగా హిమాచల్ ప్రదేశ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో హైదరాబాద్ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. తొలి రోజు ఆటలో హైదరాబాద్ 90 ఓవర్లలో 2 వికెట్లకు 291 పరుగులు చేసింది. తన్మయ్ అగర్వాల్(137 బ్యాటింగ్) సెంచరీ సాధించాడు.

# జై షాకు అరుదైన గౌరవం.. ఆ కమిటీలో గంగూలీతో పాటు చోటు!



అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) ఛైర్మన్ జై షాకు అరుదైన గౌరవం దక్కింది. కొత్తగా ఏర్పాటైన వరల్డ్ క్రికెట్ కనెక్ట్స్(డబ్ల్యూసీసీ) సలహా మండలిలో జై షాకు చోటు కల్పించారు. క్రికెట్‌లో ఎదురయ్యే సవాళ్లు, అవకాశాలపై చర్చించేందుకు మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్(ఎంసీసీ) ఈ స్వతంత్ర బోర్డును ఏర్పాటు చేసింది.ఈ బోర్డులో ప్రస్తుత కెప్టెన్‌లు, మాజీ క్రికెటర్లు, అధికారిక బ్రాడ్‌కాస్టర్స్ ప్రతినిధులు సహా పలువురికి చోటిచ్చారు. భారత్ నుంచి మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ, ఐసీసీ సీసీఓ అనురాగ్ దహియా, జియో స్టార్ సీఈఓ సంజోగ్ గుప్తాలకు చోటు దక్కింది.వీరితో పాటు కుమార సంగక్కర, క్రిస్ డెహ్రింగ్, మెల్ జోన్స్, హీథర్ నైట్, ట్రుడీ లిండ్‌బ్లేడ్, హీత్ మిల్స్, ఇంతియాజ్ పటేల్, గ్రేమ్ స్మిత్, ఆండ్రూ స్ట్రాస్ డబ్ల్యూసీసీలో సభ్యులుగా ఉన్నారు. ఎంసీసీ వరల్డ్ క్రికెట్ కమిటీ స్థానంలో ఈ డబ్ల్యూసీసీని తీసుకొచ్చారు.గతంలో ఎంసీసీ వరల్డ్ క్రికెట్ కమిటీ చేసిన పనులు ఇక నుంచి డబ్ల్యూసీసీ ద్వారా చేయను న్నారు.భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఛైర్మన్‌గా పని చేసిన జై షా ఇటీవలే ఐసీసీ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. గత డిసెంబర్‌లో ఆయన ఐసీసీ ఛైర్మన్‌గా బాధ్య తలు చేపట్టారు. ఇటీవలే ఆయన అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) చీఫ్ థామస్ బాచ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దాదాపు 128 ఏండ్ల తర్వాత తొలిసారి ఒలింపిక్స్(లాస్‌ఎంజిల్స్ 2028)లో క్రికెట్‌ను ప్రవేశపె ట్టిన నేపథ్యంలోనే ఈ సమావేశం జరిగిందని ఐసీసీ ప్రకటించింది. ఈనెల 30న లాసానేలో జరిగే కీలకమైన ఐవోసీ సెషన్‌కు ముందు పలు కీలక అంశాలపై వీరి మధ్య చర్చ జరిగిందని ఐసీసీ పేర్కొంది.

# మూవీ రివ్యూ : గాంధీ తాత చెట్టు

**నటీనటులు: సుకృతి వేణి బండ్రెడ్డి-ఆనంద చక్రపాణి-రాగ్ మయూర్-భాను ప్రకాష్-నేహాల్ ఆనంద్-రఘురాం తదితరులు**
**సంగీతం: రీ**
**ఛాయాగ్రహణం: విశ్వ దేవబత్తుల-శ్రీజిత చెరువుపల్లి**
**నిర్మాతలు: రవిశంకర్ యలమంచిలి-నవీన్ యెర్నేని-శేష సింధురావు**
**రచన-దర్శకత్వం: పద్మావతి మల్లాది**




**టాలీవుడ్ టాప్ డైరెక్టర్లలో ఒకడైన సుకమార్ కుటుంబం నుంచి ఒక వారసురాలు టాలీవుడ్లోకి అడుగు పెడుతోంది. ఆమే.. సుకృతి వేణి బండ్రెడ్డి. ఈ సుకుమార్ తనయురాలు ముఖ్య పాత్ర పోషించిన చిత్రం.. గాంధీ తాత చెట్టు. చక్కటి ప్రోమోలతో ఆకట్టుకున్న 'గాంధీ తాత చెట్టు' సినిమాగా ఎంతమేర మెప్పించిందో చూద్దాం పదండి.**

**కథ:**తెలంగాణ ప్రాంతంలోని బండ్లూరు అనే గ్రామానికి చెందిన రామచంద్రయ్య (ఆనంద చక్రపాణి)కి చిన్నతనం నుంచి గాంధీజీ అంటే అమితమైన అభిమానం. గాంధీ చనిపోయినపుడు ఆయన గుర్తుగా తమ పొలంలో తండ్రితో కలిసి నాటిన మొక్క పెద్ద వృక్షంగా మారి ఊరికి నీడనిస్తుంటుంది. ఆ చెట్టంటే రామచంద్రయ్యకు ప్రాణం. గాంధీ మీద అభిమానంతో తన మనవరాలికి కూడా గాంధీ అనే పేరు పెడతాడు రామచంద్రయ్య. ఆమెకు తాత అంటే అమితమైన ప్రేమ. తాత నేర్పిన పాఠాలతో ఎప్పుడూ నిజమే మాట్లాడుతూ.. మంచి పనులే చేస్తూ సాగిపోతున్న గాంధీ (సుకృతి వేణి) జీవితంలో ఉన్నట్లుండి ఓ అలజడి మొదలవుతుంది. ఆ అలజడికి కారణమేంటి.. దాని వల్ల ఆమె జీవితం, తన ఊరి భవిష్యత్తు ఎలాంటి మలుపు తిరిగింది.. తర్వాత గాంధీ ఏం చేసింది అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:**'పుష్ప-2' సినిమా చాలా మందికి నచ్చిందని.. కానీ ఓ ఐదు శాతం మందికి మాత్రం అది రుచించలేదని.. ఆ వర్గం ప్రేక్షకుల కోసమే 'గాంధీ తాత చెట్టు' సినిమా తీశామని ఇటీవల ప్రకటించారు నిర్మాత రవిశంకర్. నిజానికి 'గాంధీ తాత చెట్టు' లాంటి సినిమాలు అందరి కోసం తీసేవి. అందరూ చూడాల్సినవి కూడా. ఇటు సినిమాలు.. అటు సామాజిక మాధ్యమాల్లో చెడునే నెగెటివిటీతో నిండిపోతున్న రోజుల్లో కాస్త మంచి చెప్పి.. ప్రేక్షకుల్లో ఆలోచన రేకెత్తించే సినిమాలు అరుదుగానే వస్తుంటాయి. ఆ కోవలోని చిత్రమే.. గాంధీ తాత చెట్టు. ఒక చెట్టు మీద ఇద్దరు మనుషుల ప్రేమ.. దాన్ని కాపాడ్డం కోసం వాళ్లు చేసే పోరాటం నేపథ్యంలో సాగే సినిమా ఇది. ఈ కాన్సెప్ట్ విని.. ఇందులో అంత డ్రామా ఏముంటుంది.. ఇలాంటి పాయింట్ మీద రెండు గంటల సినిమా ఎలా నడిపిస్తారు అని సందేహాలు కలుగుతాయి కానీ.. దర్శకురాలు పద్మావతి మల్లాది ఆసక్తి రేకెత్తించే కథనంతో ప్రేక్షకులను కుదురుగా కూర్చోబెట్టగలిగింది. తిథి.. మెయిల్.. సినిమా బండి.. తరహాలో కొంచెం నెమ్మదిగా.. రియలిస్టిగ్గా సాగే సినిమాలను ఇష్టపడేవారికి 'గాంధీ తాత చెట్టు' మంచి ఛాయిసే.

'గాంధీ తాత చెట్టు' కథ మరీ కొత్తగా.. షాకింగ్ గా ఏమీ అనిపించదు. ఒక ఊరిలో పంటలు సరిగ్గా పండక.. పండినా సరైన ధర రాక ఇబ్బంది పడే రైతులు.. ఫ్యాక్టరీ పేరుతో డబ్బుల ఆశ చూపి భూములు సొంతం చేసుకోవాలని చూసే పెట్టుబడి దారులు.. దీనికి వ్యతిరేకంగా పోరాడి గెలిచే ఓ కథానాయిక.. ఇదీ స్థూలంగా ఇదీ కథ. ఐతే రైతులు.. పెట్టుబడి దారులు.. పోరాటం.. అనగానే దశాబ్దాల వెనకటి సినిమాలు గుర్తుకు వస్తాయి. కానీ ఇదేమీ విప్లవ సినిమాల టైపు కాదు. పాయింట్ పాతదే అయినా.. దీన్ని కొంచెం కొత్తగా.. సరదాగా.. సహజంగా డీల్ చేయడానికి ప్రయత్నించింది దర్శకురాలు పద్మావతి. పిల్లలకు నిజం మాత్రమే చెప్పాలని పెద్దవాళ్లు చెబుతారు కానీ.. మళ్లీ ఆ పిల్లలు నిజాలు మాట్లాడ్డం మొదలుపెడితే నోరు కట్టేసేది కూడా పెద్దవాళ్లే. నిజాలు మాత్రమే మాట్లాడి ఈ సమాజంలో బతకడం కష్టం కాబట్టి పిల్లలు కూడా పరిస్థితులకు తగ్గట్లు సర్దుకుని అబద్ధాలకు అలవాటైపోతారు. కానీ ఓ అమ్మాయి తనకు తన తాత నేర్పిన ఆదర్శాలకు కట్టుబడి నిజాలే మాట్లాడుతూ.. మంచి మాత్రమే చేస్తూ సాగితే ఎలా ఉంటుందో సుకుమార్ తనయురాలు సుకృతి చేసిన గాంధీ పాత్రలో చూస్తాం. కాపీ కొడుతున్నారని తన స్నేహితులనే ఉపాధ్యాయుడికి పట్టించి.. మళ్లీ వాళ్లు దెబ్బలు తింటుంటే బాధ పడడం.. ఆ తర్వాత ఆ స్నేహితుల చేతుల్లో అడిగి మరీ దెబ్బలు తినడం.. ఇలా సాగే గాంధీ పాత్రను చూశాక దాని మీద ఒక ఆపేక్ష కలుగుతుంది. మొదట్లోనే ఈ పాత్రతో కనెక్ట్ కావడంతో తర్వాత దాంతో అలా అలా ట్రావెల్ అయిపోతాం.

'గాంధీ తాత చెట్టు'లో ప్రేక్షకులను కదిలించే మరో రెండు పాత్రలున్నాయి. అందులో ఒకటి చెట్టును ఒక స్నేహితుడిలా భావించి దాన్ని అమితంగా ప్రేమించే రామచంద్రయ్య పాత్ర. ఏమాత్రం నాటకీయత లేకుండా మాట్లాడే.. ప్రవర్తించే ఆ పాత్ర కూడా ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుంది. అలాగే తనికెళ్ల భరణి గాత్రదానం చేసిన చెట్టు సైతం ఒక పాత్రలాగే ఆడియెన్సుకు కనెక్ట్ అవుతుంది. ఒక చెట్టు తన భావోద్వేగాలను వ్యక్తం చేయడం గురించి ఎవరైనా చెబితే నాటకీయంగా అనిపిస్తుంది కానీ.. సినిమా చూస్తున్నపుడు ఆ భావన కలగదు. తన మీద గొడ్డలి వేటు పడ్డపుడు చెట్టు తన బాధను వ్యక్తం చేసినపుడు కదిలిపోని ప్రేక్షకుడు ఉండడు. కథాకథనాల్లో మరీ కొత్త సీన్లు లేకపోయినా.. సన్నివేశాలు ఆసక్తికరంగా సాగుతూ ప్రేక్షకులను ముందుకు నడిపిస్తాయి. తన భూమి కొనడానికి వచ్చిన ఫ్యాక్టరీ ప్రతినిధితో రామచంద్రయ్య పాత్ర సంభాషించే సీన్ సినిమాలో హైలైట్ గా నిలుస్తుంది. ఆ సన్నివేశంలో డైలాగులు కూడా భలేగా అనిపిస్తాయి. పెళ్లి చూపులు తప్పించుకోవడానికి గాంధీ పాత్ర వేసే ఎత్తుగడ కూడా ఆసక్తి రేకెత్తిస్తుంది. గాంధీ ఆదర్శాలనే ఆయుధాలుగా చేసుకుని కథానాయిక సింపుల్ గా ఊరి సమస్యను పరిష్కరించే వైనం ఆకట్టుకుంటుంది. క్లైమాక్స్ హృద్యంగా సాగుతుంది. ఐతే చాలా వరకు రియలిస్టిగ్గా సాగే ఈ సినిమాలో కథానాయిక చక్కెరకు ప్రత్యామ్నాయంగా బెల్లం తయారు చేసి ఊరి వాళ్లను ఆశ్చర్యపరిచే ఎపిసోడ్ ఒక్కటి కొంచెం అతిశయంగా అనిపిస్తుంది. షుగర్ ఫ్యాక్టరీకి చెరకును పంపే ఊరి జనాలకు బెల్లం తయారీ గురించి తెలియకపోవడం.. దాన్నొక ప్రత్యామ్నాయంగా గుర్తించకపోవడం విడ్డూరమే. ఇక కథ ఓల్డ్ స్టయిల్లో ఉండడం.. నరేషన్ కొంచెం నెమ్మదిగా సాగడం సినిమాలో చెప్పుకోదగ్గ మైనస్సులు. కానీ ఈ ప్రతికూలతల్ని విస్మరించదగ్గ మంచి సినిమాలు సినిమాలు చాలానే ఉన్నాయి.

నటీనటులు:ఈ సినిమా టైటిల్ కార్డ్ లో 'తబిత సుకుమార్ ప్రౌడ్లీ ప్రెజెంట్స్' అని వేసుకున్నారు సుకుమార్ సతీమణి. ఈ తల్లిదండ్రులిద్దరూ తమ కూతురి విషయంలో కచ్చితంగా గర్వించవచ్చు. ఒక టీనేజీ అమ్మాయి పాత్ర కోసం గుండు కొట్టించుకుని నటించడం అంటే చిన్న విషయం కాదు. ఈ సాహసం చేయడమే కాదు.. పాత్రకు తగ్గట్లు అమాయకత్వం ఉట్టిపడేలా నటించడంలో సుకృతి చేసిన కృషి ప్రశంసనీయం. ఆమె నటిస్తోంది అనే భావన ఎక్కడా కలగదు. నిజంగా గాంధీ అనే అమ్మాయి ఉందనే భావన కలిగేలా ఆ పాత్రలో ఒదిగిపోయింది సుకృతి. రామచంద్రయ్య ఆనంద చక్రపాణి కూడా గొప్పగా నటించాడు. ప్రతి సన్నివేశంలోనూ బలమైన ముద్ర వేశాడు. ఈ టాలెంటెడ్ యాక్టర్ ను టాలీవుడ్ మరింతగా ఉపయోగించుకోవాల్సిన అవసరముంది. సుకృతి తల్లిదండ్రులుగా చేసిన ఆర్టిస్టులిద్దరూ బాగా చేశారు. మాస్టారిగా చేసిన పెద్దాయన.. కథానాయిక స్నేహితులుగా చేసిన కుర్రాళ్లు కూడా చక్కగా నటించారు. ఫ్యాక్టరీ ప్రతినిధిగా రాగ్ మయూర్ అదరగొట్టాడు. తెరపై కనిపించకపోయినా.. తన గొంతులో చెట్టు పాత్రకు తనికెళ్ల భరణి ప్రాణం పోశారు.

**సాంకేతిక వర్గం:**'గాంధీ తాత చెట్టు' టెక్నికల్ హంగులు బాగానే కుదిరాయి. రీ సంగీతం.. విశ్వ దేవబత్తుల-శ్రీజిత చెరువుపల్లి ఛాయాగ్రహణం ఇండీ సినిమాల స్టయిల్లో సాగుతూ.. సినిమాకు ఆకర్షణగా మారాయి. ఒక ఊరిలో పెద్దగా ఖర్చు లేకుండా సింపుల్ గా సినిమా తీసేసింది చిత్ర బృందం. ఇలాంటి కథకు మద్దతుగా నిలిచిన నిర్మాతలు అభినందనీయులు. పద్మావతి మల్లాది రచయితగా.. దర్శకురాలిగా ప్రతిభను చాటుకుంది. ఈ రోజుల్లో ఇలాంటి కథను వెండితెర మీదికి తీసుకురావాలన్న ఆమె అభిరుచిని ప్రశంసించాల్సిందే. ఓ మంచి కథను అర్థవంతమైన పాత్రలు.. చక్కటి సంభాషణలతో.. హృద్యమైన ఆసక్తికరంగా ప్రెజెంట్ చేసింది పద్మావతి.

# ఆర్సీ 16 నుంచి రెహమాన్ ఔట్!?



యంగ్ మేకర్ బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న 'ఆర్సీ 16' కి ఏ.ఆర్ రెహమాన్ ను మ్యూజిక్ డైరెక్టర్ గా తీసుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవ్వడం...రెండు షెడ్యూళ్లు పూర్తి చేసుకోవడం జరిగింది. తదుపరి షెడ్యూల్ కి బుచ్చిబాబు రంగం సిద్దం చేస్తున్నారు. ఈ సినిమాకి సంగీత దర్శకుడిగా బుచ్చిబాబు ఏరికోరి మరీ రెహమాన్ రంగంలోకి దించారు. రెహమాన్ మాత్రమే తన విజన్ ని అందుకుని తనకు కావాల్సిన విధంగా సంగీతం అందిస్తారని భావించి పట్టుబట్టి మరీ సీన్ లోకి తెచ్చారు.ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందే రెహమాన్ మంచి ట్యూన్స్ ఇచ్చారని బుచ్చిబాబు అన్నారు. అందుకు తగ్గట్టు సినిమా ప్రారంభోత్సవంలో రెహమాన్ కూడా పాల్గొన్నారు. సాధారణంగా సినిమా లాంచింగ్ లకు రెహమాన్ హాజరవ్వరు. కానీ రామ్ చరణ్-బుచ్చిబాబు కోసం రెహమాన్ ప్రత్యేకంగా హైదరాబాద్ వచ్చారు. ఆ సినిమాకి సంబంధించిన సంగీతం పనుల్లోనూ రెహమాన్ బిజీ అయినట్లు మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది.అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి రెహన్ ఎగ్జిట్ అయినట్లు కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. కారణాలు ఏంటి? అన్నది తెలియదు గానీ వ్యక్తిగత కారణాలతో రెహమాన్ ఆర్సీ 16 ప్రాజెక్ట్ వదులుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో రెహమాన్ స్థానంలో రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ వచ్చినట్లు వినిపిస్తుంది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాలి. రెహమాన్ ట్యూన్స్ ఆన్ టైమ్ కి ఇవ్వరు? అనే ఆరోపణ ఉంది.ఆయనతో సంగీతం అంటే? తలప్రాణం తోకకి వస్తుందని ఓ సందర్భంలో రాంగోల్ వర్మ కూడా అన్నారు. రెహమాన్ మాటలకు..చేతలకు సంబంధం లేకుండా ఉంటుందని..ఆ కారణంగా సినిమాలు డిలే అవుతాయని వర్మ అన్నారు. ఇంకా ఇండస్ట్రీలో రెహమాన్ బాధితులు చాలా మంది ఉన్నారు. మరి రెహమాన్ తాజా ఎగ్జిట్ గనుక నిజమైతే కారణాల్లో ఇది కూడా ఒకటా? అన్నది తెలియాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM